యు. పి. నాయకుల ఎన్నికల ప్రకటన
—3 వ పేజీ

పత్రికా రచయితలకు ప్రత్యేకంగా సంఘం
—6 వ పేజీ

ఆంధ్రపత్రిక.

1942 ఆగస్టు సంఘటనలు ఎ. ఐ. సి. సి. ప్రశ్నావళి
—3 వ పేజీ

రాయలసీమ సహకార ఉద్యమ విచారణ సంఘం
—5 వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. Vol 32. MONDAY. 22nd October, 1945. No. 168. వెల ఒకఅణా | Founder : K. Nageswara Rao.

316370

గుంటూరు, కృష్ణా, గోదావరి, విశాఖజిల్లాలలో తీవ్రనష్టం

'ఇండోనీసియాలో బ్రిటన్ విధానం శాంతిస్థాపనకు తోడ్పడదు'

రిపబ్లికన్ ప్రభుత్వ ఉపాధ్యక్షుని ఉద్దేశం

డచ్చి పరిపాలన తిరిగి ఏర్పడడం దుస్సాధ్యం అని అడ్మిరల్ మౌంట్ బాటన్ ప్రకటన

బటేవియా, అక్టోబర్ 20: ఇండోనీషియాలో బ్రిటిషు ప్రభుత్వం అవలంబించదలిచిన విధానం విషయమై బ్రిటిషు ప్రధాని అట్లీ ఈమధ్య వివరించిన అంశాలు ఇండోనీషియాలో త్వరలో శాంతిని నెలకొల్పడానికి తోడ్పడవని రిపబ్లికనులు అభిప్రాయపడుతున్నారు.

'అట్లీ ప్రకటనవల్ల ఇక్కడ పరిస్థితి ఏమాత్రమూ మారదు' అని రిపబ్లికన్ ప్రభుత్వ ఉపాధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ హట్టా అన్నాడు.

రిపబ్లికన్ ప్రభుత్వాన్ని గుర్తించడంలో బ్రిటన్‌కు ఏవైనా చిక్కులుంటే ఉండవచ్చు. కాని మిత్రరాజ్యాలు ఆపని చేయవచ్చు. అట్లా జరగకుండా మాత్రమే డచ్చి ప్రభుత్వాన్నే తిరిగి పెట్టడానికి జరిగే ప్రయత్నాలు మరిన్ని కలతలకే దారితీస్తాయి.

ఇప్పుడు అయిలలో ఉన్న ఇండోనీషియన్ పరిపాలననే సవ్యమైన ప్రభుత్వంగా గుర్తిస్తే యుద్ధకైదీలు మొదలైన వాళ్ల విడుదల వేగంగా జరుగుతుంది అని డాక్టర్ హట్టా అన్నాడు.

ఇండోనీషియన్ నావికుల సమ్మె

'సిబియాన్' అనే డచ్చి నౌకలో నావికులుగా ఉన్న 200 మంది ఇండోనీషియనులు సమ్మె ప్రారంభించారని యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాశాడు. ఇండోనీషియా రిపబ్లికన్ ప్రభుత్వంపై ఉపయోగించడానికి గాను డచ్చిప్రభుత్వం ఈ నౌకలో సైనికులనూ, సరంజామానూ పంపుతున్నదన్న ఉద్దేశంతో ఆ నావికులు ఆనౌకలో సరంజామా వేయడానికీ, నౌకను నడపడానికీ నిరాకరించారు. వీరందరినీ అరెస్టు చేసి నౌకమీదనే ఉంచినట్లు తెలుస్తోంది.

రాయిటర్ వార్త

సమ్మె చేసినవారు 50 మందేననీ, ఆ నౌక భారతదేశం వెడుతున్నదని నౌకా నాయకుడు హామీ ఇచ్చాడనీ, సమ్మెచేసిన వారిని అరెస్టు చేశారన్నది అబద్ధమనీ, వారు హాలండు వెడతామంటే అంగీకరించడమయిందనీ రాయిటర్ విలేఖరి వార్త.

మౌంట్ బాటన్ ప్రకటన

జావా రాజకీయ పరిస్థితి విషయమై జోక్యం కలిగించుకునే అధికారం అక్కడి మిత్రసేనాపతి జనరల్ సర్ ఫిలిప్ క్రిస్టిసన్‌కు లేదని మౌంట్‌బాటన్ ప్రకటించాడు.

జపానువారిని నిరాయుధుల్ని చేయడం, మిత్రశిబిరాలనూ వాళ్లనూ విడుదల చేయడం ఇవే అతనిపనులు. బ్రిటిషువారి పెత్తనం కింద ఉన్న ప్రాంతాలు తప్ప మిగతా జావా దేశమంతా ఇండోనీషియన్ రిపబ్లికన్ ప్రభుత్వ పరిపాలనలోనే ఉన్నది. వారి సహాయమే లేకపోయినట్లయితే క్రిస్టిసన్ జావా, సుమత్రాలలో శాంతి భద్రతలను కాపాడగలిగేవాడు కాడు.

ఇంతవరకూ డచ్చి ప్రభుత్వాధికారులు ఇండోనీషియన్ నాయకులను కలుసుకొని మాట్లాడలేదు. డాక్టర్ సోకార్నోతో మాటలాడ కూడదని కూడా వారు నిశ్చయించుకున్నారు. దాదాపు లక్షన్నర్ధ వేలమంది డచ్చివారులు నిర్బంధితులుగా ఉండడంతో ఈ సమస్య మరింత విషమమవుతోంది. డచ్చివారి ఉద్దేశం, విధానం, మిత్రపరిపాలన స్థాపించాలనే. ప్రస్తుత పరిస్థితులలో అది దుస్సాధ్యమనిపిస్తోంది. అని మౌంట్ బాటన్ ప్రకటనలో ఉంది.

బిల్లిటాన్ దీవికి డచ్చిఉద్యోగుల ప్రయాణం

జావాకు ఉత్తరాన, 200 మైళ్లలో ఉన్న బిల్లిటాన్ దీవిలోకూడా జాతీయ ఆందోళన ప్రారంభమైన వార్తలువచ్చాయి. అక్కడ పరిపాలన ఏర్పరచడానికి గాను కొందరు డచ్చిఉద్యోగులు ఒక ఓడలో ఇవ్వాళ ప్రయాణమై వెళ్లారు.

సెమరాంగ్ ఆక్రమణ

సూర్యాసేనలు ఇవ్వాళ జావాలోని సెమరాంగ్ ఆక్రమణ ప్రారంభించాయి. ప్రతిఘటన వచ్చింది. మధ్యాహ్నమప్పుడు ఇండోనీషియన్ గవర్నర్ మిత్రకార్యాలయానికివచ్చి ప్రతిఘటన సందర్భంలో తుపాకులు కాల్చినది జపాన్ వారనీ ఇండోనీషియనులు కారనీ చెప్పాడు. జపాన్ వాళ్లు ఈ పనిచేస్తారా అని కొందరికి సంశయం కలిగింది. నగరంలో ఇంకో భాగంలో జపాన్ వారికి గూర్ఖాలకూ ఘర్షణ జరిగింది.

ఎంపైర్ ఆఫ్ ఇండియా
లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
స్థాపితము : 1897. హెడ్డాఫీసు : బొంబాయి.
48 వ వార్షిక నివేదికలో కొన్ని ముఖ్యాంశములు.
కొనుగోలు మొత్తము ... 1,07,09,000 లకు మించియున్నది
అమలులో నున్న పథకాల మొత్తము 17,74,52,000 లకు మించియున్నది
ఆస్తులు ... 6,37,50,000 లకు మించియున్నది
కంపెనీ స్థాపించినది మొదలు చెల్లింపబడిన డైవిడెండుల మొత్తము ... 8,83,62,000 లకు మించియున్నది
1897 లో స్థాపింపబడిన ఈ కంపెనీ పెట్టుబడులు పెట్టబడులకు, పొదుపైన మాసేజిమెంటుకును, కలిగివున్న వాల్యుయేషనుకును మిక్కిలి పేరొందినది. కనుకనే ఇతర కంపెనీలకన్న, ఈ కంపెనీకి వ్యాపారము సేకరించుట సులభము.
ప్రాతినిధ్యము లేని చోటులలో కంపెనీకి యేజంట్లు కావలెను.
క్లెయిమ్ వివరములకును, ఏజన్సీ వివరములకును ఈ క్రింది బ్రాంచీలలో చేసినైనను వ్రాయగోరదగు.
187, మౌంట్ రోడ్డు, మద్రాసు.
డిస్ట్రిక్టుబోర్డు బిల్డింగ్స్, హనుమాన్ రోడ్డు, మహాబోధి మాన్షన్, కంపెగౌడ రోడ్డు, కాలికట్. ఆబిడ్ రోడ్డు, బెంగుళూరు సిటీ. హైదరాబాదు (దక్కన్).

కోస్తాప్రాంతాల్లో మూడురోజులు ఎడతెరిపిలేని గాలివాన

వాల్తేరు-రాజమహేంద్రవరం మధ్య రైలుమార్గం తెగిపోయింది

తుపాన బాధితులకు విరివిగా సహాయం చేయవలసిందని ఆంధ్రనాయకుల విజ్ఞప్తి

['ఆంధ్రపత్రిక' విలేఖరుల వద్దనుండి]

బెజవాడ, అక్టోబరు 20: బెజవాడలో అక్టోబరు 18 తేదీ గురువారము తెల్లవారుజామున తుపానుగాలీవీచుట ప్రారంభించింది. ఆనాటి అర్ధరాత్రివరకు ప్రచండమారుతము వీచుచునేయున్నది. టెలిగ్రాఫ్ తీగలు టెలిఫోనుతీగలు తెగిపోయినవి. రమారమి 36 గంటలవరకు బెజవాడకు బయటి ప్రపంచంతో వార్తాసంబంధం లేకుండా పోయింది. బెజవాడకువచ్చే పైళ్లు పోయేపైళ్లు అన్నీ ఎక్కడి వక్కడ ఆగిపోయినవి. బెజవాడనుంచి పోయేరోడ్డు రస్తా లన్నింటిమీదను విరిగినడిన చెట్లు దారికడ్డముగాపడి రహదారి సాగకుండ చేసెను. విద్యుద్దీపాల కొరకైన తీగలన్నీ తెగి స్తంభాలు పడిపోయెను.

అక్టోబరు 18 తేదీ సాయంకాలమునకు వైర్లెస్ ద్వారా (నిస్తంత్రీ విద్యుద్వార్తా మార్గములద్వారా) బెజవాడ స్టేషనునుంచి బిట్రగుంట స్టేషనుతోను, రాజమండ్రితోను వార్తాసంబంధం ఏర్పడినది.

బెజవాడ పీఠభూములలో నెలుసచుండు విద్యుద్దీపాల గాజుబుడ్లు రమారమి 1200 బద్దలైనవి. విద్యుత్ స్తంభాలు మెలితిరిగి విరిగిపడినవి.

వాటరువర్క్సుకద్ద విద్యుచ్ఛక్తి సప్లయి లేనందున ఇంజనులు ఆగిపోయి, పట్టణమునకు 8 గంటల కాలము కుళాయిలలో మంచినీటి సప్లయిలేదు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి యంత్రాలయమును అనుటి యింజనీరను లక్ష్మీపతిగారు తుపాను వీచుచుండినప్పటికీ రోజంతా నడిపించుచునే యున్నారు. ఇందువల్లనే విద్యుచ్ఛక్తి సప్లయికొరతలేకుండా లభించింది. ఈ బెజవాడ థర్మల్ ఎలెక్ట్రిసిటీ స్టేషనునుండియే ఏలూరు, బందరు, తెనాలి, గుంటూరు మ్యునిసిపాలిటీలకు విద్యుచ్ఛక్తి సప్లయి అవుతూవున్నది కాని యీ పట్టణములకు విద్యుచ్ఛక్తి సప్లయి లేకుండా తీగెలు తెగిపోయినవి.

నిన్న మచిలీపట్నంలో కుళాయిలలో మంచినీటి సప్లయిలేదు. వీధులలో విద్యుద్దీపాలు లేవు. అక్టోబరు 18 తేదీ మొదలు ఇప్పటివరకు ఎనగా అక్టోబరు 20 వరకు ఇంట్లు కూలినందుకుగాను మరణించినవారు ఇద్దరు లెక్కతేలిరి. వేలకొలది పూరిగుడిసెలు పూర్తిగా ఎగురగొట్టుకొని పోయినవి. లేదా కూలిపడిపోయినవి.

బెజవాడలో చుండూరు వెంకటరెడ్డిగారు గణపతిరావు పాత్రుడుగారు మన్నవ వర్తకప్రముఖులును, కాంగ్రెసు ప్రముఖులును నిరాశ్రయులై అల్లాడుచున్న వేలజనులకు నిన్న 19 తేదీ ఉదయమునుండియు అన్నదానము చేయుచున్నారు. మూడు రోజుల వరకు యీ వేలజనులకందరికీ చుండూరి వెంకటరెడ్డిగారు అన్నదానము చేసెదమన్నారు.

కొబ్బరికాయలు, పేరుపెనగ, తవుడు మున్నగు సరకులతోనింపిన పడవలు కృష్ణానదిలో మునిగిపోయినవి. లేదా బ్రద్దలైపోయినవి. రెండు స్టీమరాంచీలుకూడా నదిలో మునిగిపోయినవి కాని అదృష్టవశాత్తూ జనరష్టపోయినట్లు లేదు.

పెంత్తంవారిది ప్రయివేటు పొగాకు పట్టికు సొత్తుగాని రూ 3 లక్షలవరకు బెజవాడలో నష్టమైంది.

భీభత్సమైన ప్రాంతములకు బెజవాడ మ్యునిసిపలు చైయిర్మన్, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, సబుకలెక్టరు నల్లి యాచుచున్నారు. జనానికి తగిన సహాయం చేయుటకు ఏర్పాట్లు చేయుచున్నారు.

మచిలీపట్నంలో నష్టము
సీతారామయ్యగారి ప్రకటన

డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు గత రాత్రి (శుక్రవారం రాత్రి) మచిలీపట్నం నుంచి బెజవాడకు వచ్చారు. పూనాలో కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సభకు అక్టోబరు 21 తేదీకి హాజరగు నిమిత్తమై పోవుచున్నారు. నేడు శనివారం ఉదయం సికింద్రాబాదు మీదుగా పూనాకు వెళ్లిరి. తుపానువల్ల మచిలీ బందరులో కలిగిన నష్టమును గూర్చి సీతారామయ్యగారు యిలా వివరించి చెప్పారు.

ఇటువంటి తుపాను 1925 మే నెల 16 తేదీని మాత్రమే సంభవించియుండెను. బందరులోని ఆంధ్ర జాతీయ కళాశాల భవనంలో 600 మంది హరిజనులు తలదాచుకొన్నారు. కళాశాల తలుపులు బద్దలు గొట్టిలోనికి ప్రవేశించారు. అందు మూలంగా కళాశాలకు కొంత నష్టము కలిగినప్పటికీ ఆపత్సమయమును బట్టి అందుకు వారిని క్షమించవలసినదే.

బందరుకు విద్యుచ్ఛక్తి బెజవాడనుంచి సప్లయి కావలసియుండుటవల్ల, బందరులో నీటికుళాయిలలో నీళ్లన్నూ వీధులలో దీపాలున్నూ లేకుండా బందరు పౌరులు అవస్థపడ్డారు. ఏపట్టణానికి ఆ పట్టణం ప్రత్యేకంగా విద్యుదుత్పత్తి యంత్రాలయమును కలిగియుండాలి. బందరులో పేదవారికి అన్నము పెట్టుటకై పట్టణంలోని వివిధప్రాంతములందు మునిసిపలు కైత్కెను ఏర్పాట్లు చేశాడు. వడ్లు, తౌటాకులు మున్నగు వస్తువులధరలు హెచ్చకుండా కంట్రోలు చేయ్యాలి. పింఛనులను త్వరగా తెప్పించాలి.

అక్టోబరు 17 తేదీ మధ్యాహ్నం వరకు తుపాను బాగా విజృంభించలేదు. కాని రాత్రి అయ్యేసరికి చాలా ప్రచండం అయింది. కొబ్బరిచెట్లు సమూలంగా విరిగిపడిపోయినాయి. తాడిచెట్లు వేలకొలదిగా పడిపోయినాయి. హైదరాబాదు ట్రంకురోడ్డుమీద విరిగిపడిన చెట్లకు మితి లేదు. బందరుకు 4 మైళ్లవరకు ఆ రోడ్డు మీద 25 చెట్లు విరిగిపడియున్నవి. కిటికీ తలుపులు ద్వారబంధముల తలుపులు వేయడానికి తీయడానికి ఆ తుపానుగాలిలో సాధ్యంకాలేదు. పైకప్పులు గానున్న రేకులు అన్నీ ఎగురగొట్టుకొనిపోయినవి. గుడిసెలు కొలదిగానష్టమైనవి. కొండలు నన్నింటిని తిరిగి నిర్మించుటకు 6 మాస

(2 పేజీ చూడుడు)

వెనిజులాలో విప్లవ విజయం

విప్లవకారుల లక్ష్య వివరణ

లండన్, అక్టోబరు 20: వెనిజులాలో అకస్మాత్తుగావచ్చిన విప్లవం నెగ్గినట్లే కనిపిస్తున్నది. అమెరికా రాజకీయ వర్గాలలోనూ, అధికార వర్గాలలోనూ ఈ విప్లవం విభ్రాంతి కలిగించింది.

ఈ విప్లవం వెనిజులా పూర్వాధ్యక్షుడైన జాన్ విన్సెంట్ గామెజ్ కొడుకు రాఫేల్ గామెజ్ నాయకత్వానజరిగింది. అతని నాయకత్వాన, సైన్యంలోని కుర్రకారు ఉద్యోగస్థులంతా తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని తోసిరాజన్నారు.

తిరగబడినవారు తమను ప్రతిఘటించిన వారి నందరినీ బలగ ఉపయోగించి లొంగదీసుకున్నారు. విప్లవం జరగడానికి ముందు అధ్యక్షుడుగాఉన్న మజీనా ఎక్కడఉన్నాడో ఏమిటో తెలియడం లేదు. అతడు తిరుగుబాటు దారులకు ఖైదీగా చిక్కాడని అంటున్నారు. ఇప్పుడు దేశంలో చాలాభాగం విప్లవకారుల వశంలోనే ఉంది. సేమవల్ గార్డు కమ్యూనిస్టులూ ప్రభుత్వపక్షం వహించారు. కమ్యూనిస్టులు మొదటినుంచీ మెడీనా పరిపాలనను సమర్థిస్తూ వచ్చారు. ఆయుధాలను తీసేసుకున్నారు. ప్రభుత్వ బలగాలు లొంగిపోనట్లయితే బాంబులు వేస్తామని కరపత్రాలు విసురుతున్నారు.

వెనిజులా పశ్చిమార్ధ గోళంలోని దేశాలన్నిటికంటే ధనవంతమైనది. ప్రభుత్వం రాజకీయ పక్షాలన్నిటి యెడలా సహనం చూపుతుంది. దేశ శాసనాలను బట్టి వచ్చే ఏప్రిల్‌లో జరిగే ఎన్నికల అనంతరం ప్రస్తుతపు అధ్యక్షుడు ఆ పదవిని వహించడానికి వీలు లేదు.

డా॥ పట్టాభిగారి విజ్ఞప్తి

మద్రాసులోను, బొంబాయిలోను గల పరోపకార సంస్థలు తమ శక్తికొలది సహాయము చేయవలెనని విజ్ఞాపన చేయుచున్నాను.

సేవాగ్రామ్‌నుంచి పూనాకు గాంధిజీ మకాము మార్పు

వంగరాష్ట్ర సంచారం ముగియగానే ఈ విషయంలో నిర్ణయం జరుగును

ప్రకృతి చికిత్సావిధానంలో మహాత్ముని ప్రత్యేకశ్రద్ధ

(స్వకీయ విలేఖరి)

పూనా, అక్టోబరు 20: పూనా ఒకప్పుడు అత్యంత ప్రధానమైన రాజకీయ నగరముగా ఉండెను. చాపుస్యల కాలములో "పుణ్య" జిల్లాకు ముఖ్య పట్టణముగా ఉండెను. పరు నెనిమిదవ శతాబ్దములో మహారాష్ట్ర సామ్రాజ్యమునకు రాజధాని నగరముగ నుండెను. 1755 నుంచి 1800 వరకు భారత రాజకీయ కేంద్రముగ నుండెను. పూనా పట్టణము తిరిగి ఆనాటి ప్రాధాన్యమును పొందునట్లు కన్పించుచున్నది. భారతదేశమునకు అనధికార రాజధాని కానున్నది. ఇంతవరకు ఈ గౌరవము సేవాగ్రామ్‌కే దక్కినది. గాంధిజీ త్వరలోనే సేవాగ్రామ్ నుంచి పూనాకు మకాము మార్చివేసేటట్లు కన్పిస్తున్నది. పీస్వాల ప్రధాన నగరమునే గాంధిజీ తన నివాస నగరముగ చేసుకొనునని రూఢిగ తెలియుచున్నది.

పూనా ప్రాధాన్యం

ఎల్లోరా సుహాలంతటి ప్రాచీనమైనదీ పూనాపట్టణము గాంధిజీకి ఈ నగర మొక విధముగ ప్రధానమైనది. గాంధిజీ రాజకీయ జీవితానికి సంబంధించి పూనావిషయంలో ఒక ప్రత్యేక గాఢే ఉన్నది.

దక్షిణాఫ్రికానుండి భారతదేశమునకు వచ్చిన తరువాత గాంధిజీ తన జైలు జీవితము చాలా భాగము యెరవాడ చెరసాలలోనే కడపెను. ఇటీవల నిర్బంధము ఆగాఖాన్ భవనము ఈ రెండునూ పూనాకు చాల సమీపమునన్నవి. ఇక చరిత్రాత్మకమైన ఆయన ఉపవాసములు అన్నీ పూనాలోనే జరిగినవి. హరిజనుల హక్కుల కొరకు పరిమితి లేని ప్రాయోపవేశమును కూడా పూనాలోనే సాగించెను.

యెరవాడ జైలులో దాదాపుమరణశయ్యపై ఉండగా అపెండిసైటిస్‌కు శస్త్రచికిత్సను పూనా నగరమునకే పొందెను. గాంధిజీకి అత్యంత ప్రేమమిత్రులు సన్నిహితులు అయిన కస్తూర్బా, మహాదేవ్ దేశాయ్‌ల సమాధులు ఆగాఖాన్ భవనమందేయున్నవి. ఆభావమును ప్రజల పర మెనర్చుటయేమయమై గాంధిజీ ప్రభుత్వముతో ఉత్తరప్రత్యుత్తరములు జరిపెను.

గాంధిజీకి రాజకీయ గురువుఅయిన గోపాలకృష్ణ గోఖలే ప్రధాన కార్యస్థానం పూనా. ఈవిధంగా గాంధిజీ జీవితం ఊహిస్తూ పూనాతో బంధింపబడి ఉంది.

కాని ఈకారణంగా గాంధిజీ తన మకాము సేవాగ్రామం నుంచి పూనాకు మార్చుకోదలచలేదు. పూనా తీతోష్ణస్థితి చాలా బాగుంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఈ రెండూ గాంధిజీని బాగా ఆకర్షించినవి.

ఇటీవల గాంధిజీకి ప్రకృతి చికిత్సలో ఆసక్తి హెచ్చింది. ఈ వైద్యవిధానము విషయమై కొంత శ్రద్ధవహించాలనుకున్నారు. ఇప్పుడు గాంధిజీ మకాంచేసే ఉన్న ప్రకృతి చికిత్సా కేంద్రమును అభివృద్ధి చేయాలని వారు సంకల్పించి ఉన్నట్లున్నూ, అందరికీ వైద్యసహాయము అందుబాటులో ఉండునట్లు చేయవలయునని, అందుకవసరమును ఏర్పాట్లు చేస్తున్నట్లున్నూ తెలుస్తున్నది.

గాంధిజీ మిత్రులు, కోటీశ్వరుడు నాసిక్ ప్రాంతములో చాలా భూమిని ఇస్తానని వాగ్దానం చేసినారు. కాని గాంధిజీకి పూనాలోనే ఏర్పాటు చేయాలని ఉన్నది.

వంగరాష్ట్ర సంచారం ముగిసిన తరువాత గాంధిజీ ఈ విషయమై ఒక నిర్ణయానికి రావచ్చును.

తన కార్యాలయాన్ని పూనాకు మార్చివేసిన తరువాత, ఇతరత్రాదరియైన ఏర్పాటులు జరిగేవరకూ ప్రకృతిచికిత్సా కేంద్రంలోనే వుంటారు.

భారతదేశం సర్వస్వతంత్రం అయ్యేవరకూ సబర్మతీలో అడుగుపెట్టనని శపథం చేసినారు వెనుక. అయితే ఈ సారి సేవాగ్రామం నుంచి వచ్చేస్తూ అలాంటి శపథం ఏమీలేదు. కనుక ఏడాది కొకమారు సేవాగ్రామం నల్లి ఆశ్రమవాసుల దాటి వస్తూవుంటారు.

గాంధీజీ సేవాగ్రామ ప్రయాణం

కలకత్తా, అక్టోబరు 20: గాంధిమహాత్ముడు పూనానుంచి సేవాగ్రామకు అక్టోబరు 30 తేదీకి చేరును. అనుచు కస్తూరిబా నిధి వ్యవహారములు అ. భా. వస్త్రసంఘ వ్యవహారములు కొలది దినములు చూచుకొనుచుండును.

హిట్లర్ చనిపోయినట్లే

బ్రిటన్, అమెరికా ఉద్యోగుల నమ్మకం

పశ్చిమరాజ్యాలపై మరో యుద్ధానికి స్టాలిన్‌తో హిట్లర్ ఆలోచిస్తున్నాడట

బర్లిన్, అక్టోబరు 20: బ్రిటిషు అమెరికన్ ఉద్యోగులు హిట్లర్ అన్వేషణ కలాపమును ముగించివేసినారు. మానవ మాత్రులకు సాధ్యమైన విధానాలన్నిటిని బట్టి విచారించగా హిట్లర్ మరణించినట్లు రుజువు అవుతూఉందని వీరు లండన్, వాషింగ్‌టన్‌లకు తెలిపిరి.

హిట్లర్ బర్లిన్‌లోనే చనిపోయినాడనీ అతనితోబాటు ఈవాబ్రాన్ కూడా చనిపోయిందనీ బ్రిటిషు అమెరికన్‌ల అభిప్రాయం.

హిట్లర్ చచ్చిపోయినాడా, బ్రతికి ఉన్నాడా అనే విషయం తేల్చి, వీరి తీర్పు న్యూరెంబర్గు విచారణకు హాజరు పెట్టాలని బ్రిటిషు, అమెరికన్ ఉద్యోగులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. వెనుకాలను జాగ్రత్తగా పరిశీలించడానికి మించి ప్రస్తుతం వీరు ఇంకేమీచేయరు.

బర్లిన్ మునుచేరిన రష్యన్‌లు హిట్లర్ చనిపోయినాడని నిర్ణయించుకోడానికి, దాఖలాలేవీ లేవనే ఇప్పటికీ అంటున్నారు. అమెరికన్, బ్రిటిషు ఉద్యోగుల ప్రకటనలు కేవలం జర్మన్ ప్రజల కథల మీదనే ఆధారపడి ఉన్నాయని రష్యన్‌లు అంటున్నారు.

రష్యనులు మరేమైనా మరికొన్ని వివరాలు రూపకలిగినే తప్ప బ్రిటిషు అమెరికన్ అధికారులు ఈ విషయాన్ని ఇంతఅ వదలివేస్తారు.

అమెరికన్ 'స్టార్స్ అండ్ స్ట్రిప్స్' పత్రిక అక్టోబరు 8 నే సంచికలో ఈ క్రింది వర్తమానం ప్రకటింపబడింది:

"హిట్లర్ ఇంకా బ్రతికే ఉన్నాడనీ పాశ్చాత్యరాజ్యాలపై మరో యుద్ధానికి యడానికి స్టాలిన్‌తో కలిసి సన్నాహాలు చేస్తూ ఉన్నాడనీ బర్లిన్‌లో బాగా వదంతిగా ఉన్నది."

పూచీయివ్వబడు
ఉత్తమ తరగతి వజ్రములు
కనీసపు ధరలు
బాపాలాల్ & కంపెనీ (స్థాపితము) 1910
(సరాసరి దిగుమతి చేయువారు)
రత్న బజారు, మద్రాసు.

ప్రకటన

శ్రీ చల్లపల్లి రాజాగారికి చెందిన పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు తాలూకా పెదపేగిగ్రామంలోని సుమారు 3000 యకరముల విస్తీర్ణముగల అరణ్యములోని కర్ర, కంపవగైరాలను 4-11-45 తేదీన పెదపేగిలో వారి కాణాదద్ద బహిరంగముగ వేలం వేయించబడును. వేలంపాటలో ఫాల్గొనదలచినవారు రు 500/- ధరావతుతో హాజరు కావలెను. పాటుపడినులు పాటకాలమందు తెలుపబడును.

చల్లపల్లి 10-10-45 } (సం) గో. లక్ష్మీనరసయ్య స్టేషన్, చల్లపల్లి యెస్టేటు.

కావలెను

గవర్నమెంటు టెక్స్టయిల్ యిన్స్టిట్యూటు, చాకిలపేట—మదరాసు.

చలవ చేయుట, రంగు వేయుట,

అద్దకము వేయుట (చేపిపని) లో 4-12-1945 మొదలు 3 నెలల స్పెషల్ కోర్సునందు ప్రవేశించుటకు నిర్ణీత ఫారములో 15-11-1945 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ కోర్సుకు యెట్టి రుసుములేదు. విద్యార్థులకు స్కాలరు షిప్ గాని అలవెన్సు గాని లేదు.

విద్యార్థుల వయోపరిమితి 16 మొదలు 30 సంవత్సరములవరకు.

నూలు గాని, నుష్టగాని యిదివరకే రంగు వేయుచున్న పనిలో నున్న విద్యార్థులకును వృత్తికళ్యా నేతపనివారుగా నున్నవారికిని ప్రాముఖ్య మివ్వబడును.

పై కోర్సు ప్రవేశమునకు నిబంధనలున్న దరఖాస్తుల నిర్ణీతఫారములున్న తొమ్మిది పైసల పోస్టేజి బిళ్లలను పంపి ప్రిన్సిపాల్ గారినుండి తెప్పించుకొనవచ్చును. రూల్సు కాపీకు దరఖాస్తుఫారములకు మనవలు 31-10-1945 తరువాత తీసికొనబడవు.

మేము రు. 1,000 నవాలుచేస్తాము

ఒక అద్భుత సృష్టి

WE CHALLENGE Rs.1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాజికు. మెస్మరిజం పవరు సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవా రెవరైనాసరే అతడు తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేతికి చిక్కునిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంటదు. మీరు ప్రేమ విషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలో జయం పొందుతారు. కావలసినంత డబ్బుసంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తొలిరాత్రే కనిపెట్టండి. బరీదు రు. 1-15-0, 3 రు 5 లు. 12 రర రు. 18 మాత్రమే. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అధికం. 2 (2-102)

పనిచేయలేదని ఋజువైతే ఖరీదు వాపసుచేస్తాం.

MOHINI BHANDAR, P.B. 233, LAHORE

విరేచన బద్ధకం

ఉపేక్షచేయవద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. ఉదరశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అని తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

మదనకామేశ్వరలేహ్యం

ఇది రక్తవృద్ధిచేయు దివ్యమగు వస్తువులచే తయారు చేయబడినది. దీనిని పిల్లలు, స్త్రీలు, వృద్ధులు, బలహీనులు, అలసినవారు మొదలగు వారిని ఉంచి, బుద్ధిబలమును వర్ధిల్లచేయుటకు వాడినట్లయితే అద్భుతఫలమగును. ఇదివరకు వర్ణించిన వ్యాధులకు 2 చక్కెరలు దాటును. 20 రుచులు కలదు. రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. శి. పి. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

కాశ్మీర్

అన్నివిధములగు దగ్గులకు అమోఘమైనది. అన్నిదోష్టి దొరకును. పీపా రు 2.
[illegible] గిరి జా & కో,
పి. పి. 29, రాజమండ్రి.

తెలుగుజిల్లాలలో తుపాన్ భీభత్సం

(1 వ పేజీ తరువాయి)

మలుపట్టును. పనివాండ్లు కొంపలేముందుగా మరమ్మతుకావాలి. వారి కొంపలపే వారు ముందుగా బాగుచేసుకోవాలి. దేశంలో వర్షంనులు ఇరవరకే కొద్దిగా ఉన్నారు. ఇప్పుడు వారికిరాకీ మరి హెచ్చుగా ఉంది. ఇటు సామాన్లుకూడా దొరకడం లేదు. భవనసిరాల్లు సామగ్రులు, పనివాండ్లు సమృద్ధిగా కావాలి.

పేదవారికి సహాయంచేసే విషయమై తగిన ఏర్పాటు చేయుటకై బందరులో ఒక పబ్లికు మీటింగు జరుపబడుతున్నది.

బందరులో విపరీత నష్టము

బందరు అక్టోబరు 19 : మొన్న అర్ధరాత్రి నుంచి నిన్నటి 7 గంటల వరకు యీ వూరు తుపాను గాలికి అగ్గమైనది. 1925 లో వచ్చిన తుపాను తర్వాత మళ్ళీ యింత తుపాను ఎన్నడూ వచ్చియుండలేదు. ఒక్క ఇల్లు అయినా దెబ్బ తినకుండా మిగలలేదు. ఇళ్లపెంకులు కాగితాల్లాగా ఎగిరి పోయినవి. పూరిగుడిసెలు పందిళ్లు నేలకూలినవి. పాకలు, కాపాలాలు మొదలైనవాటి రేకు కప్పులు పూర్తిగా ఎగిరిపోయినవి. పెంకుటిళ్లు అన్ని దెబ్బతిన్నవి. చెట్లు పడిగిపడ్డవి. స్థలాలో పెకలించుకుని పడినవి. మొన్న సాయంత్రం నుంచీ వేదవారికి తిండి నీడా దొరకుండా ఉన్నది. ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ, నేషనల్ కెమికల్స్, ఆంధ్ర జాతీయ కళాశాల కాంపౌండులలో కప్పులు ఎగిరిపోయినవి. నేషనల్ కెమికల్సుకు చాలానష్టం కల్గింది. గాజుకిటికీలు పగిలినవి. పోస్టుఆఫీసు అందులోని రికార్డులు టెలిగ్రాఫ్ ఏర్పాట్లు కప్పుసరిగ్గా లేనందున తడిసినవి. బెజవాడకు గుడివాడకు రైలు బస్సుసర్వీసులు నిన్నటి నిలచిపోయినవి. బుధవారం సాయంత్రం బెజవాడనుంచి బయలుదేరినరైలు ఇక్కడికి ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు వచ్చినది. రోడ్లమీద చెట్లుపడినందున జిల్లాలోపలకు పోయే బస్సుసర్వీసులు నిలచిపోయిన వికాని నాగాయలంకకు ఈ ఉదయం బయలుదేరగా 12 మైళ్ల దూరంపోయి వెనక్కు వచ్చి వేయలసివచ్చినది. టెలిఫోను టెలిగ్రాఫ్, ఎలెక్ట్రిక్ తీగెలు తెగుటయో వెడుటయో జరిగింది. నిన్నమధ్యాహ్నం జిల్లా కలెక్టరు ఊరుతిరిగి స్వయంగా పేదలకు అన్నదానం 20 చోట్ల ఏర్పరచారు. బస్సుల్లో నుండిగెలు పెట్టించి ఊరంతా తిప్పి పేదలకు అన్నదానం చేశారు. ఊళ్లో విపరీతమైనన్నష్టం కలిగింది. జిల్లాలోపల జరిగిన నష్టం ఇంకా తెలియదు. ఇక్కడ సహాయసంఘం ఒకటి నేడు ఏర్పడినది.

గుడివాడ

సుమారు 2 లక్షల నష్టం

17 వ తేదీరాత్రి సుమారు 12 గంటలకు పెద్దకుపాను, గాలి, వాన చెలరేగింది. 19 వ తేదీ ఉదయంవరకు తీవ్రత తగ్గలేదు. గట్టిభవనములు కూలిపోయినవి. వందలాది పూరిగొంపలు కప్పులతో సహా లేచిపోయినవి. భవనములమీదుగా బంగాళా పెంకులు ఫ్యాక్టరీలమీద టిన్ రేకులు కాగితములుమాదిరి పల్లాంగులకు పైగాదూరము ఎగిరిపోయినవి. ఇళ్లుపోయిన వీదులు పెద్దపెద్దమేడలకు డాబాలకు చేరుకొని తలదాచుకొన్నారు. కొందరు బీదలకు శ్రీ కొజ వెంకట్రాయయ్యగారు, తమ్మశ్రీనివాస సినిమాహాలులో ఆశ్రయమిచ్చి అన్నదానం చేశారు. గవర్నమెంటు ఆఫీసులు, స్థానికోన్నత పాఠశాలా భవనములు చాలా దెబ్బతిన్నవి. స్థానికులు మాతాశిశుసేవాసిలయమునకు సుమారు 1,000 ల నష్టముకల్గినది. సూటికి సుమారు 80 పెట్టెడుకాణములు నేలకూలినవి. బండ్లు తలక్రిందులైనవి. ఎన్నో పుష్కరాల వయస్సుగల వృక్షాలువిరిగి యిళ్లమీద, ఎలక్ట్రిక్, టెలిగ్రాఫ్, టెలిఫోను తీగెలమీద పడినవి. తంతిమార్గములు కట్టుబడినవి. విద్యుచ్ఛక్తిలేక పట్టణమంతయు అంధకార బంధురమయ్యెను. మోటారు బస్సులు, రైలుబస్సు నడుపలేదు. బెజవాడనుండివచ్చు టపాబండి ఉదయం ఆరు గంటలకు బయలుదేరి గం. 12-30 కు యిచ్చటకు చేరినది. ఇది నూజెళ్ల వరకు వెళ్లి, ముందుకు సాగలేక, తిరిగి రాత్రి 9 గం॥ లకు గుడివాడ చేరుకొన్నది. బందరునుండి రైలుబండిరాలేదు. బెజవాడనుండి బందరుదారకు రైల్వే తంతిమార్గములు తెగిపోయినవి. గుడివాడనుండి ఏలూరు వరకు బయలుదేరు రైలుబండి ఉదయం యిక్కడ బయలుదేరి తిరిగి రాత్రి 9 గం॥ కు వచ్చినది. రైల్వే ప్లాటుఫారంమీద నున్న పుస్తకశాల, రైల్వేవారిఇళ్లు, వగైరా దెబ్బతిన్నవి.

గుడివాడ బోటువార్వుపొంగి పక్కనున్న రైల్వేజేబరు కాలనీలోని యిళ్లను ముంచివేసినది. కుక్కుట్ల కుందలవాసులు కూలిపోయి వీరనిష్టము సంభవించినది.

చాల పడవలు చెడిపోయినవి.

రైసుమిల్లు బాయిలర్లు చాలవరకు పడిపోయినవి. గోడలు పడిపోయినవి. మిల్లులోని యిత్తడిపట్టాలు తెగిపోయినవి. యజమానులు విలేఖరి కలుసుకోగా, వారు మిల్లులకు కలిగిన నష్టము సుమారు 1 లక్ష రూపాయలుండు అంచనా వేసినట్లు చెప్పారు.

ప. గోదావరి నష్టం-

బాపినీడుగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 21 : శ్రీ మాగంటి బాపినీడుగారు తణుకు జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యులు, నిన్న సాయంకాలం కలకత్తా మెయిలులో మదరాసు వచ్చిరి. పశ్చిమగోదావరి జిల్లాలో తుపానువలన చాల నష్టం కలిగిందని వారు తెల్పుచున్నారు.

వైర్లు సిగ్నల్సులేక ఇంజనులు దారి సరిచూసుకుంటు మెల్లగ నడచి వస్తున్నవి. అటు మొన్న రావలసిన వాల్తేరు ప్యాసింజరు మొన్నవస్తే, దానిలో నిడదవోలు నుండి ఏలూరువరకు వచ్చి మెయిలులో మదరాసు చేరగలిగేను. 18 ప్రాతఃకాలం తుపానువల్ల, తణుకు, నర్సాపురం, భీమవరం తాలూకాలలో పంటలు చాల పాడైపోయినాయి. ఇండ్లుకూడ కొన్ని పడిపోయి చాల దీభత్సంగా నుంది. భీమవరంలో ప్రకృతి చికిత్సాలయం, పాలకొల్లులో మునిసిపలు వాటరువర్కు కేసులుపోయి చాల నష్టం కలిగిందని తెలియవచ్చెను. ఒక్కరోజు తుపానుతో ఆంధ్రదేశం ఎక్కువభాగంలో తిరిగి ఋతుపవనస్థితి లేర్పడేటట్లు విన్న వార్తలనుబట్టి తోచుచున్నది.

ఏలూరు

ఒకమరణం

ఏలూరు, అక్టోబరు 19 : ఏలూరులో నిన్న తెల్లవారుజామునుండి మొదలైన తుపాను దీభత్సం 1925 సంవత్సరం తుపానును జ్ఞాపకానికి తెచ్చింది. 17 మధ్యాహ్నం కొలదివర్షంతో ప్రారంభమై, ఆ రాత్రి గాలికూడా ప్రారంభించింది. రాత్రి 8 గంటలకు గాలి తీవ్రంకాజొచ్చి నిన్న. ఉదయమునుపరికి విపరీతమైన తుపాను ప్రారంభించింది. గాలివేగం ఉదయం 6 గంటల మొదలు 12 గంటలమధ్య విపరీతంగా ఉంది. ఈ 6 గంటలకాలంలో, ఏలూరులోని చెట్లలో 8 వంతులు పూర్తిగా వ్రేళ్లతోకూలి రోడ్లకడ్డంగా పడిపోయినవి. మిగిలినవాని కొమ్మలు పూర్తిగా విరిగిపోయినవి. ఇంక తాటాకు యిండ్లు పూరియిండ్లు, దాదాపు అన్నింటి కప్పులు ఎగిరిపోయినవి. రేకులపెట్టు రేకులు ఎగిరిపోయాయి. పెంకుటికప్పులమీద సైతం పెంకులు చాలా వరకు ఎగిరిపోయినవి.

వేలకొలది ప్రజలు నిలువనీడలేనివారైనారు. వందల కొలది పాకలు పోలిపోయినవి. ఇక దట్లు, పందిట్లు దాదాపు అన్నీ నేలమట్టమైనవి. 17 రాత్రి మండే, ఎలక్ట్రిసిటీ నిలచిపోయింది. నిన్న ఉదయం నుండే ఏలూరులో యితర ప్రాంతాలకు టెలిగ్రాఫు, టెలిఫోను సంబంధం తెగిపోయింది. పట్టణంలో అనేక చోట్ల గాలి వేగంవల్ల, సైకిళ్లేమి చెట్లుపడవంవల్ల సైకిళ్లేను. ఎలక్ట్రిక్ తీగలు తెగిపోవటం, స్తంభాలు వంగిపోవటం సంభవించింది. ఈ తీగలన్నీ సరిచేసి మరల ఎలక్ట్రిసిటీ సప్లయిచేయు సరికి వారం రోజులైనా పట్టవచ్చునను కుంటున్నారు. ఏ ఊరు నుండి యితర ప్రాంతాలకు వెళ్లేరోడ్లన్నీ ఈ విధంగా పడిపోయిన చెట్లతో నిండి ఉండడంవలన బస్సు సర్వీసులన్నీ నిలిపివేయబడినవి. పశ్చిమ పేట స్టేషనులోని చెట్లుకూడ విరిగి లైనుమీద పడినవి కాని త్వరలోనే దానిని తీసివేసినారు.

ఏలూరులోని సెంటు థెరిసాస్ గరల్సు హైస్కూలు మరల పూర్తిగా కూలిపోయింది.

ఈ స్కూలు కట్టిన క్రొత్తలో వర్షాలు కురవగా ఒకసారి కూలిపోయింది. ఇది రెండవసారి మ్యునిసిపల్ కాలేజి గేటు మీద పెద్ద చెట్టొకటి పడడంవలన గేటు కూలిపోయింది. లైబ్రరీ హాలుకు కొలది నష్టం కలిగింది.

నిన్నట్లా జ్యూటుమిల్లు, ఊళ్ళో యితర మిల్లులు. ప్రెస్సులు అన్ని కట్టివేశారు రామచంద్రరావుపేటలో ఇల్లుగోడికూలుటచే ఒక ముసలి మనిషి చనిపోయినది. ఇంకొకనికి గాయములు తగిలినవి.

నేటి ఉదయానికి, గాలివాన తగ్గి ఆకాశం కొంతవరకు నిర్మలమైనది. రోడ్లమీద చెట్లింకనూ తొలగింపబడలేదు. నేటి ఉదయం రావలసిన మెయిలు ఈ సాయంకాలం 6 గంటలకువచ్చింది. యితర జిల్లన్నీ ఆలస్యంగా నడుస్తున్నవి జిల్లాలో జరిగిన నష్టపు వివరాలింకా యిక్కడకు చేరలేదు.

అనకాపల్లి

చెరుకుతోటలు నేలమట్టమైనవి

అక్టోబరు 19 : గత మూడు రోజులనుండి రాత్రింబగళ్లు ఎడతెరపిలేకుండా గాలి వాన చెలరేగింది. రైతులకు జీవనాధారమైన చెరుకుతోటలు పూర్తిగా నేలమట్టమైనవి. రైతులు చాలా ఆందోళన చెందియున్నారు. తమ నష్టాన్ని ప్రభుత్వము పరిగణించి సహాయం చెయ్యాలని గోలపెడుతున్నారు. (బ. వి.)

పాలకొల్లు

చేలకు, తోటలకు పెద్దదెబ్బ

పాలకొల్లు, అక్టోబరు 19 : 17 వ తేదీ రాత్రినుండీ పెద్ద గాలివాన ముసురుపట్టింది. ఉప్పుగాలివల్ల తోటలూ చెట్లూ మాడిపోయినవి. అరటి, నిమ్మ, కొబ్బరి తోటలకు పెద్ద దెబ్బతగిలింది. పంట ముఖానికి వచ్చిన వరిచేలు నీటమునిగినవి. బియ్యంమరల రేకులు 50 గజాల దూరం దాకా ఎగిరిపోయినవి. ఇళ్లమీద పెంకులు ఎగిరి నెల్లా నెదచైనవి. పూరిగుడిసెలు కూలినవి. ప్రాణనష్టమూ, పశునష్టమూ, ఇంకా తెలియరాలేదు. కూలినాలి జనం రెండురోజులుగా తిండిలేకున్నారు. ఇంత గాలివాన ఈ మధ్యకాలంలో రాలేదు.

ఆలమూరు

అరటితోటలకు పెద్ద దెబ్బ

అక్టోబర్ 19: నిన్న, మొన్నా వచ్చిన గాలివాన 200 ఎకరాలపై అరటితోటల బొట్టను బెట్టుకుంది. చాలా చెట్లు పడిపోయినవి. రెక్కలమీద ఆధారపడ్డ కార్మికులు కొంపలు యెగిరిపోయినవి. ప్రాణనష్టం, పశునష్టం వారలు ఇంతవరకూ రాలేదు. పంటలకు, తోటలకు బ్రహ్మాండమైన దెబ్బతగిలింది.

తాడేపల్లిగూడెం

స్టేషనులో ముష్టి వానిమరణం

అక్టోబరు 18 : నిన్న ఉదయంనుంచీ పట్టమైన మేఘాలతో పెద్ద గాలివాన పట్టింది. చాలా ఇళ్లుకూలినవి. పైకప్పులు ఎగిరినవి. ఒక రైసుమిల్లు గొట్టము పడిపోయినది. టూరింగ్ సినిమా షెడ్ ఎగిరిపోయింది చెట్లు రోడ్డుకు అడ్డంగా పడిపోయినవి. జ్వరంతోనున్న ముష్టివాడు బిగుసుకుపోయి తెల్లవారేసరికి స్టేషనులో చనిపోయి ఉన్నాడు.

రాజమండ్రి

రాజమండ్రి, అక్టోబరు 19 : మొన్న సాయంత్రంనుంచి నేటి ఉదయంవరకు ఈ ఊళ్ళో బ్రహ్మాండమైన గాలివానవచ్చింది. చెట్లు అసేకం పడిపోయినవి. అక్కడక్కడ కొన్నియిండ్లు కూలినవి. జనష్టంలేదు. 18 ఉదయం రావలసిన మెయిలు 19 ఉదయం వచ్చినది.

పశ్చిమ గోదావరిలో

పంటలనష్టం

నర్సాపురం, అక్టోబరు 19 : మొన్న ఉదయం నుంచి చినుకుచినుకుగా ఉండి అర్ధరాత్రి తర్వాత వర్షంతోబాటు గాలి కూడా హెచ్చుగా వీచింది. నిన్న ఉదయం 4 గంటలకు తూర్పునుంచి వీచేపెను గాలి ఒక్కసారిగా సముద్రముపైపునుంచి దక్షిణమునుండి వీస్తూ విజృంభించి పడమరగా ఎత్తున సముద్ర కెరటం ఒకటి పశ్చిమ గోదావరినుండా విరుచుకుపడింది. అందువలన గోదావరి రివర్ కెనాల్ అక్కడక్కడ దెబ్బతిన్నది. పల్లపు ప్రాంతాలలోని పొలాలు నష్టపడినవి. గ్రామంలోని కొబ్బరిచెట్లు సంవత్సరం తలలు విరిగికొన్ని, సమూలంగా పెరికి కొన్ని పూరిగుడిసెలమీదను, పెంకుటిళ్ళమీదను పడి నష్టం కలిగినది. మిగిలిన చెట్లు అనేక రకాలవి విరుచుకుపడినవి. నర్సాపురం పాలకొల్లుగోర్జు మీద 6 మైళ్ళ పొడుగున పెద్దపెద్ద చెట్లు సుమారు 40 దారికడ్డంగా పడినవి. ఉప్పుగాలికి చెట్లుఆకులుమాడి రాలిపోయినవి. ఈ పరిసరాలలో చెట్లన్నీ మోడేసి ఉన్నవి. అరటి మొదలైన పండ్లతోటలన్నీ నాశనమైనవి. మొన్నటివరకూ ఏపుగా ఉన్న వరిచేలు ఎకరానికి 20 బస్తాలు సంచుకుంచునుకున్నవి ఎకరానికి బస్తావస్తే చాలు, విశేషమే నన్నంతగా నాశనమైపోయినవి. బసంగిపంటమాత్రం రైతులకు 5 కొంచెమో దక్కవచ్చును. అక్కుర్లు, కృష్ణకాటుకలు, కలిపి వరిచేలు నల్లగా మాడిపోయినవి.

తాటాకు గుడిశల కప్పులన్నీ ఎక్కడికి పోయినవో ఎగిరిపోయినవి. పెంకుటిళ్ల పెంకులన్నీ చాలాభాగం జలజలాదిగ జారిపోయినవి. కొన్ని పెంకుటిళ్ల పెంకులే పోయినవి. ధాన్యం మిల్లులమీద రేకులన్నీ గాలిలో ఎగురుకూ ఊరిమీదపడినవి. ప్రతిమిల్లులోనూ వందలకొద్దీ బస్తాలబియ్యం ధాన్యంతడిసి నుద్ద అయిపోయినవి.

గోదావరిలో రెండు లాంచీలు మునిగినవి. ఇవి దొరకటం కష్టమనుకుంటున్నారు. మరి రెండు కాలవలో మునిగినవి. పల్లెవారి చేపల వారలు చాలాభాగం కొట్టుకు పోయినవి.

ఈ ఊరి వీధులన్నీ ఇప్పుడు చెదారంతో నిండిఉన్నవి. ఈ రంతా పాడుపడినట్లు కన్పిస్తున్నవి. జనజీవితం ప్రశాంతంగా మరీ మరీ దయనీయంగా ఉన్నది. నిరాధారులంతా పునరావాస కేంద్రాలలో పైలరు హైస్కూలులు తాలూకాఫీసులలో తలదాచుకుంటున్నారు. ఇంతవరకు అధికారులు గాని పంచాయతీబోర్డువారు గాని ఏ విధ ఏర్పాటు చేయలేదు.

48 గంటలు తుపానుపడుతుందని జిల్లా అధికారులు స్థానికాధికారులకు మొన్న సాయంత్రం 5 గంటలకు తెలియజరచినట్లు తెలుస్తున్నది. కాని వారేమీ గ్రామస్థులకు తెలిపినట్లు లేదు. ముందుగా తెలిస్తే కొంత జాగ్రత్తపడ వీలయేదని ప్రజలు భావిస్తున్నారు.

నిన్న మధ్యాహ్నానికి గాలి ఉధృతం తగ్గి ఆగిపోయినది. అయినా ఆకాశం ఇంకా మబ్బులకమ్మి ఉన్నది. వర్షం ఉన్నా నంటూ సన్న జల్లు పడుతున్నది.

విశాఖపట్నం

విశాఖపట్నం అక్టోబరు 19 : మూడు రోజులనుంచీ ఇక్కడి సూర్యరశ్మి సోకకుండా ఆకాశం కారు మబ్బులు కమ్మి ఉన్నది. గాలి విసురుతో వర్షం కురుస్తున్నది. రైళ్ళు రాకపోకలు తెబ్బిబ్బుగా ఉన్నవి.

ఉప్పాడ

ఉప్పాడ, అక్టోబర్ 18 : నిన్నటి ఉదయంనుండియు యిచ్చట తూర్పు గాలి ఆరంభమై రాత్రి సం. 11 నుండి అకస్మాత్తుగ సముద్రము ప్రొంగి సుమారు పల్లాంగునున్నరప్రదేశము ఆక్రమించి ఊరును చేరియున్న చాలా పేటలలోని అనేక యిండ్లను నామరూపములు లేకుండ నేలమట్టము చేసినది. ఊరు కొంతభాగము లోనికి సముద్రపు కెరటములు చొచ్చుకొనివచ్చినవి. ఫిషరీస్ యార్డు (ఉప్పాడ్డిలోని ఉప్పు బస్తాలు, నిలువగల ఇతర సామగ్రి, మొదలునవి కొట్టుకొని పోయినవి. వేలకొలది వాడవాండ్రు, పడవలు, వలలు, మొదలగు తమ పరికరములు ఇండ్లు; సర్వస్వము కోల్పోయి నిలువ నీడలేక నిరాశ్రయులై యల్లాడుచుండుట చూచు హృదయ విదారక దృశ్యమునగున్నది. రాత్రినుండి 12 గంటలకాలము (ఉదయము పరకును) తరంగములు ఊరిలో తాండవించుచు పెనుగాలితో ప్రళయమనిపించినది. ప్రాంతీయ సస్యము చాలమేర యీ సుంపుచే పూర్తిగ నెడినది. ఇట్టి ఉపద్రవ మీ ప్రాంతమునకు ఎన్న డెరుంగనని వయోవృద్ధులనేకులు చెప్పుచున్నారు.

మంగళగిరి ప్రాంతంలో

తగిలిన దెబ్బ

మంగళగిరి, అక్టోబరు 19: మొన్న సాయంత్రం మొదలైన గాలివాన విపరీతమై నిన్న అర్ధరాత్రివరకు కొట్టినది. రోడ్లమీద చెట్లు పరిగి దారికి అడ్డముగా పడినవి. ఇండ్ల ఆవరణలో చెట్లుచిరిగి గోడలు కూలినవి. 500 పూరియిండ్లు పూర్తిగా పడిపోయినవి నిన్న రైళ్లుబస్సుల రాకపోకలు నిలచిపోయినవి. చాలామంది పేదవారు, మధ్యతరగతివారు ఇండ్లుకూలి తలదాచుకొనే స్థలంలేక దేవస్థానము నాశ్రయించారు. ఈ చుట్టుపట్టగ్రామాలలో గడ్డివాములు కొట్టుకొనిపోయినట్లు తెలుస్తున్నది. ప్రజలకు బాగా నష్టం వాటిల్లినది.

నిన్న ఉదయం బెజవాడకు బయలుదేరిన పాసెంజరు విపరీతమైన గాలివాన వలన నిన్నపగలు, రాత్రి నంబూరుస్టేషనులో ఆగిపోయినది. టెలిగ్రాఫ్లైన్ చెడిపోయినది. ప్రయాణికులకు భోజనసౌకర్యం రైల్వేస్టేషన్మాస్టారు ఏర్పాటు చేశారు. పాసెంజరు యీ మధ్యాహ్నం 12 గంటలకు బెజవాడ చేరినది.

గుంటూరులో భీభత్సం

గుంటూరు, అక్టోబరు 19 : గుంటూరుకు తుపాను దెబ్బ విపరీతంగా తగిలినది. 18 ఉదయము నుంచి నేటి ఉదయము వరకు మెనుగాలితీవ్ర కుంభవర్షం కురిసింది. ఈ సమయంలో కలిగిన నష్టం వర్ణనాతీతముగా ఉన్నది. నిరాధారులు, పేదవారి అవస్థ దీనంగా ఉన్నది.

పాటకపు జనం నివసించే ప్రాంతాలలో వారి గుడిశెలన్నీ ఎగిరిపోయి బట్టాసాతా తడిసి కొట్టుకొని పోయినవి. 18 తేదీన రోజల్లా వారికి తిండిలేదు. తుపాను వల్ల సహాయంచేసే వీలులేక పోయింది. రెండువేల గుడిశెలునష్టమై వేలకొద్దీ పేదవారు నీడలేక అల్లాడు తున్నారు.

ఇంటనే పేదవారికి సహాయం ఏర్పాటు చేసే నిమిత్తము కొండా వేంకటప్పయ్య పంతులుగారు పురప్రముఖులను సమావేశ పరుస్తున్నారు.

1935 తరవాత యింత దీభత్సపు తుపానుండలేదని కొండా వేంకటప్పయ్యగారు నాతో యిలా చెప్పారు : "అపార నష్టం కలిగింది. కాంగ్రెసు వర్కర్లందరూ సహాయం ఏర్పాటుచేయాలి ఇందుకనిమిత్తం సభ చేసున్నాను"

ఊళ్లోనల చెరువు గట్టు లెగినవి. పక్కనే ఉన్న చేరువెరవ ఫాక్టరీలు నీటిప్రవాహం వల్ల నష్టపడినవి. ఫాక్టరీలనష్టం లక్షరూపాయలుంటుందని అనినా నన్నారు.

కందుకూరు నెలు పల్లతో విరుచుకుపడినవి. టెలిగ్రాఫ్ టెలిఫోను తీగెలు తెగిపోయినవి. ఎలక్ట్రిక్ తీగలు న్నూ తెగినవి.

నిన్నరాత్రల్లా గుంటూరునగరం అంధకార బంధురమైనది. మరమ్మతులు జరగవలసి ఉన్నది. కనుక 2, 3 రోజులవరకు ఊళ్ళో విద్యుద్దీపాలు వెలగవని తెలుస్తున్నది.

మట్టిగోడల యిళ్లు కూలినవి పెంకుటిళ్లు కప్పులు యెగిరి పోయినవి. విరిగిన చెట్లు కొన్నిచోట్ల ఇళ్ల మీద పడి ఇళ్లు పాడైనవి.

రైలుమార్గం తెగినది. నంబూరు, గుంటూరు, రైలుదారి కొట్టుకుపోయింది. ఈ ఉదయం రైలుపనివారలు రైను బాగు చేతకు వెళ్ళారు - బెజవాడనుంచి నిన్న రైళ్ళు అసలేరాలేదు.

గుంటూరునుంచి బెజవాడకు బయలుదేరిన రైలు నంబూరువద్ద ఆగిపోయింది. బెజవాడకు రైళ్ళు యీ సాయంత్రం నుంచీ పోవచ్చును. నిన్న నేడు మద్రాసు నుంచీ పత్రికలు టపాప్పా వగైరా చేరలేదు బెజవాడకు మద్రాసుకు టెలిగ్రాఫ్ టెలిఫోను సంబంధం తెగిపోయింది.

నుస్సుపెడ్కు, పార్వెల్ గడకి నష్టం కలిగింది. రికార్డులు పాడైనవి.

తుపానువల్ల విద్యార్థులు పాఠాలకు పోలేదు. హాస్టల్లలో తిండిదొరక్క విద్యార్థులు అనేకులకు నిన్న అభోజనమైనది.

గుంటూరు నగరం చూడటానికి భీకరంగా వున్నది. ఎటుపోయినా దారికడ్డంగా చెట్లు టెలిగ్రాఫ్ స్తంభాలు కాళ్లకు కొట్టుకుంటున్నవి. రోడ్లు వర్షానికి చెడిపోయినవి. పేదవారు తడిగుడ్డలతో బిచ్చమెత్తుకునే దృశ్యం సర్వత్రా కన్పిస్తున్నది. ఇక వాళ్ల పిల్లలగోడు చెప్ప నక్కర లేదు. చూస్తే కళ్ళు చెమ్మగిలక తప్పదు.

జొన్నలగడ్డ గ్రామంలో 50 ఇళ్లు నీటి ముంపుతో కూలినవి. పశునష్టం, ధాన్యనష్టం వగైరా అక్కడ 40 వేల రూపాయల మింజామలే ఉంటుందని తెలుస్తున్నది. ఊరి పక్కనున్న చెరువుల కట్టలు తెగినందున ఈ నష్టం కలిగింది. ఆ గ్రామం మాలపల్లి దుస్థితి వేరే చెప్పక్కర్లేదు.

జిల్లా మొత్తంమీద ఎంతో నష్టమైనదీ అప్పుడే ఊహించుటం కష్టమైనా చెప్పలేము. బస్సులు ఇంకా తిరగటంలేదు ఈ సాయంత్రానికి తిరిగి ప్రారంభం కావచ్చును.

ఆకాశం కారుమబ్బులు క్రమ్ముకొని ఉన్నది. వర్షం వచ్చేట్టున్నది. సర్. సి. వి. రామన్ గారు కళాశాలలో నిన్న ఉపన్యసించవలసినది తుపానువల్ల ఉపన్యసించలేదు.

తునివద్ద

రైలుమార్గ విచ్ఛేదం

మద్రాసు అక్టోబరు 21 : నిస్తంత్రీ (వైర్లెస్) వార్తలూలంగా యం. యస్. యం రైల్వే అధికారులకు యీ క్రింది వివరములు తెలిసినవి.

తుని స్టేషనుకు అనకాపల్లి స్టేషనుకు మధ్య రైలుమార్గం నిన్న విపరీత వర్షం వల్ల గండ్లుపడి కొట్టుకొనిపోయింది. సుమారు రెండుఫర్లాంగులవరకు రైలుకట్టతెగిపోయింది. అక్టోబరు 17 తేదీన మద్రాసునుంచి బయలుదేరిన మెయిలు నేడు 20 తేదీని కలకత్తాకు చేరింది. సూపర్లు రైయిలు మార్గాలు గా చేరింది. ఈ రైలులో సర్ తేజబహదూరు సప్రూగారు ఉన్నారు.

కలకత్తానుంచి మద్రాసుకు పోయే టపా కలకత్తానుంచి సంసారి జంబాయికి పోయే మెయిలులో ఎక్కించబడును. టపా నాగపూరు మీదుగా మద్రాసు చేరుచున్నది. కాని, కలకత్తా నుంచి వాల్తేరువరకు పోయేటపా మామూలు కోస్తా మెయిలు మీదుగానే చేరుచున్నది.

తుపాను వివరాలు

కలకత్తా, అక్టోబరు 20: సర్ తేజబహదూరు సప్రూగారు అక్టోబరు 19 తేదీకి కలకత్తాకు చేరవలయుండి మద్రాసు నుంచి బయలుదేరిరి. కాని తుపానువల్ల నారిరైలు, జెనాలిలో 10 గంటలు ఆపివేయబడెను. సూపర్లేటు ట్రెయినుమీద ప్రయాణంచేసి కలకత్తాకు నేడు చేరిరి. మద్రాసులో వీరికి జ్వరం వచ్చినది. అందువల్ల సుస్తీగాఉన్నారు. లేవు వీరు అలహాబాదుకు ప్రయాణంకావలసియున్నారు.

సప్రూగారిని ప్రశ్నింపగా తుపానుచాలా తీవ్రంగానే వీచినదన్నారు. రైలుబండి ఆగాలిలో ఎగురగొట్టుకొనిపోకుండేటట్లు ఇంజను డ్రయివరు రైలును నడపలేదు. మెయిలుబండి బలార్షాలో

గృహరక్షణమును బలపరచుట

వారి
భవిష్యత్తును
భద్రపరచుడు

స్త్రీ తన ప్రసవమునకు పూర్వము తాను తీసికొను శ్రద్ధపైనే తన బిడ్డయొక్క ఆరోగ్యము, శక్తి, ఆధారపడియుండును. వివేకవంతులైన గర్భిణీస్త్రీలు ఒక డాక్టరు సలహా తీసికొందురు. ఎందుకనగా, రానున్న శిశువుయొక్క ఆరోగ్యము ఇప్పటినుండియు కాపాడవలెను.

గర్భవతులకు యోగ్యమైన ఆహారము హార్లిక్స్ అని డాక్టర్లు దినినే సిఫారసు చేయుదురు. ఇది సులభముగ జీర్ణమగును. ఇట్టి ఆపత్సమయములో పుష్టికరమైన ఆహారము అత్యావశ్యకము. హార్లిక్స్‌లో పుష్టికర పదార్థము లున్నవి. ప్రసవమైన తరువాత గూడ, చనుబాలు సమృద్ధిగా నుండుటకై హార్లిక్స్‌ను తప్పక సేవించవలెను.

హార్లిక్స్

ఇప్పుడు దొరకుట దుర్లభము. కాబట్టి లభించిన దానిని మీ అనుకూలము కొలది అతి జాగ్రత్తగా వాడుడు. మీకు ఎంత అవసరమో అంతే కొనుడు.

హార్లిక్స్‌మొక్క కంట్రోలు ధర రు 3-6 దానికన్న ఎక్కువ ఇవ్వకుడు.

Copyright: Horlicks Ltd. jw7(E)1TP.

డెంటానిక్

విషనివారకమగు పండ్లపొడి

నిత్యవాడుకకు శ్రేష్ఠమయినది.

పండ్లను మెరుగుపరచును, చిగుళ్లకు బలమొసగును, కోటినిరోధపరచును, నోరు మంచి వాసనగా నుండును.

BENGAL CHEMICAL
Calcutta ;; Bombay.
ఏజంట్లు: ఎం. దేవాలు గౌండర్ అండ్ కో
41. బందరువీధి, మద్రాసు.

కుష్ఠు. బొల్లి

వగైరా మేహవ్రణాలు. సెగ, నవగాయ వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. టి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు. బి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరి జిల్లా.

ఈశ్వర్స్ "గినోక్వినా"
అన్నిసెగలనుఅద్భుతముగతగ్గించును
(అన్నిమందులషాపులలో)
ఈశ్వరఫార్మసీ. రాజమండ్రి

1942 సం॥ ఆగస్టుసంఘటనలు

అఖిలభారత కాంగ్రెసు ప్రశ్నావళి

అలహాబాదు, అక్టోబరు 20: 1942సం॥ ఆగస్టులోను, అంతరమును జరిగిన సంఘటనల విషయమై విషయజాలమును సేకరించి, తరువాత ఈ సంఘటనలనుగూర్చి ఏ. ఐ. సి. సి కి సమగ్రమైన నివేదికనందించుటలో దేశమునందలి వివిధ కాంగ్రెసు కమిటీలకు తోడ్పడుటకును మార్గదర్శకముగా నుండుటకును ఏ. ఐ. సి. సి. వారు వివరమైన ప్రశ్నావళి నొకదానిని జారీ చేసియున్నారు. ఈ క్రింది విషయములను గూర్చి సంగతులు తెలుపవలసినదని, సాధ్యమైనంతవరకు జరిగినది జరిగినట్లు తెలుపవలసినదని ప్రశ్నావళి కోరుచున్నది:

1942 సం॥ ఆగస్టుకు పూర్వము

(1) 1942 సం॥ను ఆగస్టుకు పూర్వము సామాన్య నిర్బంధవిధానము.

(2) ప్రజలకు కష్టంకలుగకేసిన ప్రత్యేక సైనికచర్యలు.

(3) పౌరజనములయెడల ముఖ్యముగా స్త్రీలయెడల నిలువరీవారి ప్రవర్తనము.

1942 సం॥ ఆగస్టు అనంతరము

(1) ఏ పరిస్థితులలో మీరాష్ట్రమునందు ఆగస్టు 9 తేదీన కాంగ్రెసుప్రముఖులను అరెస్టుచేసిరి? ఆగస్టు 9 తేదీన అరెస్టయినవారిసంఖ్య, వీలైనయెడల వారి పేర్లు తెలుపుడు. ఈసందర్భమున ముఖ్యమైన సంఘటనలేమైన జరిగినవా?

2. గాంధిమహాత్ముడు వర్కింగ్ కమిటీ సభ్యులు, ప్రధాన కాంగ్రెసు సేవకులు అరెస్టుకాగానే మీ రాష్ట్ర ప్రజలు యెట్టి భావములు నెలిబుచ్చిరి. శాంతియుతముగాను, అన్యమార్గములలోను వారు గావించిన ప్రదర్శనములు స్వరూప స్వభావము లెట్టివి? ప్రభుత్వమువారు ప్రజానీకము యొక్క ప్రదర్శనములనెట్లు అణచివేయ ప్రయత్నించిరి?

3. ప్రభుత్వమువారు గైకొన్న చర్యకు అసమ్మతి దెలుపుటకుగాను ప్రజలు తమంతట తామే లోపలినుండి పుట్టుకొనివచ్చిన ఉద్రేకంవల్ల ఈ ప్రదర్శనములు చేసిరా లేక యితరుల ప్రోత్సాహమువల్లను ప్రోద్బలమువల్లను చేసిరా? ఈ ప్రదర్శనములెంత కాలము జరిగెను?

4. ఈ ప్రజా విప్లవమునందు విద్యార్థులేవిధముగా పాల్గొనిరి. విద్యార్థుల ఉద్యమమును అణచివేయుటకు అధికారులెట్టి చర్యలు గైకొనిరి.

5. ప్రజల పోరాటములో పారిశ్రామిక కార్మికులేవిధంగా పాల్గొనిరి? కార్మికులు సమ్మెలేమైన చేసిరా?

6. గాంధిజీ మున్నగు నాయకుల అరెస్టు వార్తను గ్రామసీమల ప్రజలెట్లు స్వీకరించిరి? గ్రామసీమల యందు జరిగిన సంఘటనలు ప్రజలు తమంతట తాము, స్వతంత్రంగా చేసినవా? లేక నగరములలో జరిగిన సంఘటనల ఫలితమా? రయితాంగముయొక్క కార్యకలాపములను స్పష్టమైనంత సమగ్రంగా తెలుపుడు.

7. రయితాంగము, పారిశ్రామిక కార్మికులు, విద్యార్థులు గాక యితర ప్రజలు దేశమునందలి సంఘటనల యెడల యెట్టివైఖరి నవలంబించిరి? న్యాయవాదులు, ఉపాధ్యాయులు, వైద్యులు, వర్తకులు, పారిశ్రామికులు మున్నగు వివిధ వృత్తుల యందలి వారు ఉద్యమమున కేవిధముగా తోడ్పడిరి?

8. సివిల్ సర్వీసులలో పనిచేయుచున్నవారెట్టి వైఖరి - నవలంబించిరి? ప్రభుత్వ చర్యల కవకాశమా అసమ్మతి తెలిపిరా? ఎవరైన రాజీనామా నిచ్చిరా? ఎవరిపైన ఉద్యోగముల నుండి బర్తరఫు చేసిరా?

9. పత్రికలు, భారతపత్రికలు ఆంగ్లో ఇండియన్ పత్రికలు యెట్టివైఖరి నవలంబించెను?

10. ఉద్యమమునకు స్త్రీలు ప్రత్యేకంగా గావించిన తోడ్పాటు.

11. పట్టణములలోను, గ్రామసీమలలోను ప్రభుత్వమువారు యే యే రకమైన నిర్బంధ విధానము నవలంబించిరి? ముఖ్యముగా దేశమునందలి సామాన్యచట్టముల క్రిందజరిగిన అరెస్టులనుగూర్చి, దేశరక్షణ నిబంధనలక్రింద ఆర్డినెన్సులక్రింద జరిగిన అరెస్టులనుగూర్చి అన్ని సంగతులు తెలుపుడు. మీ రాష్ట్రములో జరిగిన లాఠీ ఛార్జీలు గ్యాస్ (వాయువు) ఛార్జీలు, సుస్నీల ఛార్జీలమగూర్చి తెలుపుడు. ఈ ఛార్జీలలో ఎంతమంది మరణించిరి? ఎంతమంది గాయపడిరి? మీ రాష్ట్రములోగాని, మీ సంస్థానములోగాని లేల్దుమైనా కాల్పులు జరిగినవా? విమానదాడులు జరిగినవా? నీవనీవ చేయవలెనని, వీధులను, మురుగునీటి కాల్వలను పరిశుభ్రము చేయవలెనని గౌరవనీయులను వారిని బలవంతపెట్టిరా? అవమానకరములగు యితర ఉత్తరువులను గావించిరా? స్త్రీలను మానభంగం చేసిరా? గ్రామప్రాంతములను నాశంచేసిరా? గ్రామములను తగులబెట్టుట, ఇండ్లు, పైరు మున్నగు ఆస్తిని నాశముచేయుట, పోలీసులు ధాన్యాగారములను లూటీచేయుట మున్నగు అత్యాచారములు జరిగినవా? పోలీసులు, మిలిటరీవారు గావించిన దాడులనుగూర్చి ఈదాడులలో పాల్గొన్నవారిని గూర్చి తెలుపుడు.

సామూహిక జరిమానాలు - వానిని వసూలుచేసిన విధము తెలుపుడు.

నెరసాలలలో రాజకీయ ఖైదీలను చూచినవిధము. సంగతులను రాబట్టుటకు నేరముచేసినట్లు వారిచే ఒప్పించుటకు హింసపెట్టిరా? నెరసాలలో యెంతమంది మరణించిరి? నెరసాలలో కలిగిన జబ్బుల వల్ల నెరసాలలుపల యెందరు మరణించిరి? నెరసాలలలో లాఠీ ఛార్జీలు, కాల్పులు యేమైనా జరిగినవా? (12) కాంగ్రెసు నాయకులకు అప్రతిష్ఠ కలుగజేయుటకును, ఉద్యమమును ప్రజలను అణచివేయుటకును అధికారులు రాజకీయ సంస్థలనుగాని ప్రభుత్వంతో సంబంధము లేని అర్థ - రాజకీయ సంస్థలనుగాని ఉపయోగించిరా? 13. బలప్రయోగము గావింప పోలీసులు, మిలిటరీ నిరాకరించిన సందర్భము లేమైనవుండెనా? పోలీసులను, మిలిటరీని తగినకంట్రోలులో నుంచుటకు ప్రత్యేకంగా యేమైనా చర్యలు గైకొనబడెనా? 14. ప్రజలను అణచివేయుటకు మీ రాష్ట్రములో సివిల్ గార్డులను ప్రయోగించిరా? వారు అత్యాచారము లేమైనా చేసిరా? ప్రజలను అణచి వేయుటకు నేరములు చేయు జాతులనుండి ప్రత్యేకంగా కొందరిని రిక్రూటుచేసిరా? 15. మరే రాష్ట్రము నుండియైనను మీ రాష్ట్ర స్థితిగతులను భావమున్నవారిని నేరుంగని పోలీసు దళమును రప్పించిరా? 16. పత్రికల నడంచుటకు మీ రాష్ట్రములో యెట్టి చర్యలు గైకొనిరి? పత్రికా సంపాదకులు, ప్రచురణ కర్తలు, ముద్రాపకులు, పత్రికా విలేఖరులపై యెట్టి నియమ నిషేధములు విధించిరి? (17) కాంగ్రెసు ప్రచారమును నిరోధించుటకు ప్రభుత్వమువారు గైకొన్న చర్యలు ముద్రణాలయములను బహరుచుకొనిరా? పనిచేయకుండ చేసిరా? పత్రికల విషయమున అవలంబించిన నిర్బంధవిధానము (18) కోర్టులు మామూలుమాదిరిగా న్యాయము ప్రసాదించకుండ అధికారులు కల్పించిన ఆటంకములు. స్పెషల్ కోర్టులెట్లు పనిచేసినవి? కార్యనిర్వాహక వర్గమువారికిని న్యాయస్థానములవారికిని సంఘర్షణ యేమైన జరిగినదా? పౌర స్వాతంత్ర్యములు యెంతవరకు అణచివేయబడెను? (19) ప్రభుత్వమువారి న్యాయవిరుద్ధ కార్యములకు కట్టుదిట్టములుకల యే సంస్థలైనను అసమ్మతి తెలిపెనా? ఇట్టి అసమ్మతి ప్రకటనవల్ల ప్రయోజనమేమైనా కలిగెనా? (అ. ప్రె.)

ఎగ్మద్రాసులోని కాంగ్రెసు భవనమునకు నష్టం

ప్రభుత్వమువారి ప్రత్యుత్తరం

మద్రాసు, అక్టోబరు 20: మద్రాసులోని తేనాంపేటయందున్న తమిళనాడు కాంగ్రెసు భవనమును 1942 సం॥ లో మద్రాసు గవర్నమెంటువారు వశపరచుకొన్నారు. ఆ భవనముయొక్క మధ్య భాగంలోని పైకప్పు విరిగి క్రింద పడిపోయింది. ఈ నష్టమును గూర్చి మద్రాసు గవర్నమెంటుకు ఆర్. వెంకట్రామన్, యస్. విశ్వనాథన్ గార్లు (పైకోర్టు వకీళ్లు) నోటీసును ఇవ్వగా అందుకు ప్రభుత్వమువారు యీ క్రిందిరీతిగా ప్రత్యుత్తర మొసంగిరి.

1908 సం॥ క్రిమినలు లా సవరణ చట్టము ప్రకారంగా యీ భవనమును గవర్నమెంటువారు వశపరచుకొన్నారు. అప్పటికే ఆ భవనము చాలా పాతపడియున్నది. దేవరమ్మకుగా ఉంది. దానిని పడగొట్టి తిరిగి నిర్మించడం తప్ప దానిని మరమ్మతు చేయడం అసాధ్యం. భవనము చాలా శిథిలావస్థలోను జీర్ణావస్థలోను ఉండుటవల్ల ఈ మధ్య కాలములో భవన మధ్య భాగంలో పైకప్పుకూలి పడిపోయింది. ఇందుకు ప్రభుత్వమువారు బాధ్యులు కాజాలరు. అదిన్నీ గాక కలిగిన నష్టమునకు రూ 50,000 పరిహారం కావలెనని కోరడం చాలా అమితంగా ఉన్నది.

కాంగ్రెసు భవనంచుట్టు పహరాఉంచబడినది. కాంగ్రెసు భవనంలో ఉన్న సామానుల బాబితా కూడా తయారు చేయుంచబడినది.

1943 సం॥ జూలై మాసంలో ఈ కాంగ్రెసు భవనంలోనికి దొంగలు ప్రవేశించి రెండు టైపురైటరు యంత్రాలను దొంగిలించి యుండిరి. దరియాప్తు చేయబడెను. పోయిన యంత్రాలు దొరకలేదు. ప్రాసిక్యూషను చేయబడిన వారిని విడిచిపెట్టివేయడమైనది.

అగ్నేయ యూరప్‌లో సోవియట్ సన్నాహాలు

రష్యా, పశ్చిమ యూరప్‌రాజ్యాలమధ్య భేదాలు

లండన్, అక్టోబరు 20: సోయవిట్ యూనియన్‌కూ, యూరపులోని పడమటి రాజ్యాలకూ, ఇప్పుడగడ్డివేస్తే భగ్గుమనే పరిస్థితులు ఏర్పడ్డాయని యుపై ప్రెస్ విలేఖరి వ్రాశాడు.

పోలెండులో రష్యా తన సేనలను బలంచేయుచుండెనని ఇవ్వాళ ఉదయం 'మాంచెస్టర్ గారియన్' ప్రకటించింది.

హంగేరి మొదలైన అగ్నేయ యూరప్ రాజ్యాలలో కూడా రష్యన్లు తమ సేనలను బలపరచుచుండున్నట్లు వార్తలు విశేషంగా వస్తున్నాయి.

ఇటు బ్రిటన్, అమెరికాలుకూడా తమ ఆక్రమణలో ఉన్న జర్మన్ ప్రాంతాలలో సేనలను కట్టుదిట్టంచేసుకుంటున్నట్లు గట్టిగా తెలుస్తోంది.

బ్రిటన్ ఇంతవరకూ ఈ సైన్యంలోని వారిని విడుదలచేయడం మందగించడానికి ఇదే కారణం.

ఇది ఇట్లాఉండగా రష్యా అన్నివిషయాలలోనూ 'సహాయనిరాకరణ' విధానాన్ని అనలంబిస్తోంది. రాజకీయసమస్యలన్నిటివిషయంలోనూ పోరాడాలో పోరాడడానికే సిద్ధపడుతోంది. తాత్కాలిక ధర్మకర్తృత్వం అని బ్రిటన్ అమెరికాలు సూచించిన విధానం 'చట్టబద్ధం' కాదని నిన్నరాత్రి జరిగిన పరిహారాల సంఘ సమావేశంలో సోవియట్ ప్రతినిధి గట్టిగా వాదించడం ఇందుకు నిదర్శనంగా ఉందని 'టైమ్స్'లో ఇవ్వాళ పడిన ఒక వార్తవల్ల తెలుస్తోంది.

యు. పి. నాయకుల ఎన్నికల ప్రకటన

అలహాబాద్, అక్టోబరు 20: "కేంద్ర శాసన సభకును రాష్ట్రీయ శాసనసభకునూ యెన్నికయిన యిబ్బందులు ఎన్ని అంతరాయములు ఉన్నప్పటికిన్నీ కాంగ్రెసు పోటీచేయ దలచుకొన్నది. సత్వర స్వాతంత్ర్యముకోసమున్నూ స్వతంత్ర భారతదేశములో అందరికీ సరిసమానమయిన హక్కు ఉండడము కోసమున్నూ కాంగ్రెసు ఎన్నికలలో పాల్గొనదలచుకొన్నది. హిందూస్థానీ భాషతో అనేనినానాదములతో ఈ ఎన్నికలు సూచనతివి. మూడు సంవత్సరాల ఘోరపీడనము అయిన తరువాత మహాజనముఅంతా సామ్రాజ్యపద్ధతిని నిర్మూలనము చేయడానికి తలపడి ఘోరముగా పూనులయిపోయిన తరువాత ఇప్పుడు తొలిగా స్వాతంత్ర్య పోరాటము సాగించడానికి బద్ధకంకణులమై ఈ ఎన్నికలలో పాల్గొనదలచినాము. స్వాతంత్ర్య సంపాదన కోసము అనేకమంది పురుషులు స్త్రీలు ప్రాణాలు అర్పించినారు. అనేకమంది యావజ్జీవితమూ ఘోరబాధ ననుభవిస్తున్నారు. ఇప్పుడు యావన్మందీ కాంగ్రెసు అనుసరించడానికి అవకాశము కలిగింది.

ఈ రాష్ట్రములో ప్రజలందరున్నూ ప్రత్యేకవస్తులకునూ గానీ ప్రత్యేక ముఠాలకుగానీ గమనించకుండా కేవల దేశస్వాతంత్ర్యముకోసమే పోరాడుతున్న వారినే అనుసరించవలసిందని విజ్ఞాపనము చేస్తున్నాను.

ఈ ఎన్నికలతోసమున్నూ యింకా యీ సంబంధమయిన కార్యనిర్వహణము కోసమున్నూ ఎంతో ధనము కావలసిఉంది. ఇందుకు ధనికులు దరిద్రులు అనే భేదము లేకుండా యావన్మందీ ధనము సహాయము చేయవలెను. ఈ విధముగా యావన్మందీ ధనసహాయముచేసి స్వాతంత్ర్య సంపాదనలో భాగస్వాములు కావలెనని కోరుతున్నాము"

పండిత గోవిందవల్లభ పంతు. పండిత జవాహర్‌లాల్ నెహ్రూ పండిత యస్. కె. డి. మాలీనాల్ శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ఆచార్య నరేంద్రదేవు రాఫీ అహమ్మద్ కిద్వాయి సంపూర్ణానంద మొదలయిన నాయకులు యీ ప్రకటనకు మీద సంతకాలు చేసినారు

ప॥ గోదావరిజిల్లా కాంగ్రెసు

అధ్యక్షతకు మాగంటి బాబునీడు గారి ఎన్నిక

తణుకు, అక్టోబరు 18: నిన్న నిజట ఆత్మకూరి గోపాలరావుగారి అధ్యక్షతన పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘము సమావేశమైనపుడు 1943 ఉద్యమపు సాధనలను స్మరించిన తరువాత శ్రీ॥ శ్రీ॥ దందు నారాయణరావుగారి మృతి చే భాళీపడిన జిల్లా సంఘ అధ్యక్ష పదవికి మాగంటి బాబునీడుగారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

భారత స్వాతంత్ర్య పోరాట ప్రాధాన్యం

కొల్హాపూర్ సంస్థానములో శ్రీశంకరరావుదేవు ప్రచారం

కొల్హాపూర్, అక్టోబరు 20: "1948 సంవత్సరమునకుభారతదేశము స్వతంత్రము అయ్యేట్లు చేయడానికి సంకల్పించుకొన్నాము" అని శంకరరావుదేవు యిక్కడ పెద్ద బహిరంగసభలో ఉపన్యసించినాడు. ఆసభకు పదివేలమంది జనానికిపయిగా వచ్చినారు.

"ఒక్క భారతదేశ స్వాతంత్ర్యము కోసమేకాకుండా ప్రపంచములో ఉన్న పాలితజాతుల అన్నిటిస్వాతంత్ర్యముకోసమున్నూ కాంగ్రెసు పోరాడుతున్నది. అందుకోసమే ఇండోనేషియాకు నాయకులు జవాహర్‌లాల్ నెహ్రూను ఆహ్వానించినారు. తమకు దారిచూపించి సాయము చేయమని కోరినారు. డచ్ సామ్రాజ్యముతో ఇండోనేషియాలో పోరాడినముకోసమే రమ్మని కోరినారు. ప్రజాపరిపాలనము నెలకొల్పడానికే కాంగ్రెసు పూనుకొన్నది. ప్రజాస్వామికము అంటే ఒకపార్టి పరిపాలనముకాదు. ఒకవర్గమువారి పరిపాలనముకాదు. ఒకనియంత పరిపాలనమున్నూ కాదు. "ఢిల్లీ చలో" "జయహింద్" అనేవి విప్లవనినాదాలు," అని శంకరరావుదేవు ఉపన్యాసములో చెప్పినాడు.

దేవుకు కొల్హాపూరు మున్సిపాలిటీవారు సివిక్ అడ్రెస్ యిచ్చినారు.

మున్సిపాలిటివారి వినతిపత్రానికి సమాధానము చెపుతూ "కొల్హాపూరు సంస్థానము రాజపరివత్తు నాయకత్వముతో తక్కిన సంస్థానాలకు ఆదర్శకరతమయిన సంస్థానము కావలెన"ని చెప్పినారు.

రేపటికే మున్సిపల్ విద్యాలయానికి శంఖుస్థాపనముచేసినాడు. యావద్భారత గ్రామోద్యోగసంఘము తాలూకు కొల్హాపూరుశాఖను ప్రారంభించినాడు.

భారత స్వాతంత్ర్యపోరాటం

సాంగ్లి, అక్టోబరు 20: "కాంగ్రెసు బావుటాకింద హిందూదేశ స్వాతంత్ర్య పోరాటము అంతర్జాతీయము అయింది. అందువల్లనే స్వాతంత్ర్యముకోసము పోరాడే అన్నిజాతులవారిని కాంగ్రెసు ఆకర్షించగలిగింది," అని శంకరరావుదేవు యిక్కడ బహిరంగసభలో చెప్పినాడు.

"వల్లభ్‌కోట్ల జనుల స్వాతంత్ర్యాశయ స్వరూపమే కాంగ్రెసు. ఇది ఒక్కటే యావద్భారత స్వాతంత్ర్యముకోసమున్నూ పోరాడుతున్నది. ఈ స్వాతంత్ర్య పోరాటములో కాంగ్రెసుకు మించిన మరొకటిలేదు. హిందూమహాసభకానీ ముస్లింలీగుకానీ కాంగ్రెసుతో సరితూగలేవు," అని శంకరరావుదేవు ఉపన్యసించినాడు.

నిర్మాణ కార్యక్రమం

మిరజ్, అక్టోబరు 20: ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగసభలో రెండు వేల అయిదువందల రూపాయల నిధిని శంకరరావుదేవుకు యిచ్చినారు. మహారాష్ట్ర దేశములో యావత్కాల కాంగ్రెసు ప్రచారకులకోసము ఒక నిధిని పోగుచేయ దలచుకొన్నాడు. అందుకుగాను యీ మొత్తాన్ని మిరజ్ ప్రజలు శంకరరావుదేవుకు సమర్పించినారు.

"కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమము కొనసాగించడానికి యావత్కాల ప్రచారకులు కావలసినన్నారు. మహాత్ముని నాయకత్వముకింద కాంగ్రెసు స్వాతంత్ర్య పోరాటము సాగిస్తున్నది. ఆ పోరాటము సక్రమముగా సాగడానికి నిర్మాణ కార్యక్రమము అత్యంతావశ్యకము," అని శంకరరావుదేవు చెప్పినాడు. సభ అయిపోయిన తరువాత శంకరరావుదేవు సాంగ్లికి ప్రయాణమయి వెళ్లిపోయినాడు.

అనంతపుర కాంగ్రెసు భవన ప్రవేశోత్సవం

26 న పట్టాభిగారు చేస్తారు

అనంతపురం, అక్టోబరు 20: డాక్టరు పట్టాభిగారు 26 న అనంతపురం జిల్లాకాంగ్రెసుభవన ప్రవేశోత్సవంచేస్తారు. ఆనాడే జిల్లాకాంగ్రెసు సంఘ సమావేశం జరుగుతుంది.

మద్రాసుజిల్లా కాంగ్రెసుమీటింగు

శ్రీ బచ్చు జగన్నాథదాసుగారు ఇల్లా వ్రాస్తున్నారు: —చెన్నపురి జిల్లా ఆంధ్ర కాంగ్రెస్ తాత్కాలిక కమిటీయొక్క ప్రథమ సమావేశము ది 22 వ తేదీ సోమవారము సాయంత్రము 5 గంటలకు సంఘ కార్యాలయములో అవగా ఆర్మీ నియమవిధి 117 నెంబరులో జరుగును.

నోటీసు

జూపిటర్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి.

డాక్టర్ (బున) జి కే నారాయణస్వామి జీవితముపై ఫిబ్రవరి నెల సం॥ 2783 రు పాలిసీ పోయినదని తెలిపినందున యీ తేదీ లగాయతు నెలరోజుల లోపల మార్కెట్టి యాక్షేపణలు రానియెడల దూస్లికేటు పాలిసీ జారీ చేయబడును.

ఇ. ఎస్. జోయెల్,
జనరల్ మేనేజరు.

19-10-45. యింపీరియల్ బ్యాంకు బిల్డింగ్సు, పోర్టు. బొంబాయి.

ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా ఆరవల్లి గ్రామకాపురస్తులు మంగలి కులస్తురాలు లంక సుబ్బాయ భార్య లంకమ్మ తెలియజేయునది ఏమనగా, లోగడ నా భర్త లంక సుబ్బాయ తన షేర ఉండుకున్న యావదాస్తినీ నా షేర 9-8-45 సం॥ తేదీని సంపూర్ణహక్కులతో సెటిల్ మెంటు దస్తావేజువ్రాయించి రిజిస్టరీ చేయించినారు. దరిమిలాను ఆయనకు జబ్బుచేసి 7-9-45 సం॥ తేదీ గురువారము పగలు 12 గంటలకు చనిపోయినారు. శవమును శ్మశానములోనికి తీసుకపుల్లి అంటుమామిడి ఉండే విరోధకార్పణ్యముచేత మా కులస్థులున్ను యితరకులస్థులున్ను తెల్ల కాగితములమీద శవము చేతివ్రేళ్లతో వ్రేలుముద్రలు వేయించినట్లు యితరులవల్ల తెలియవచ్చినది. నా భర్త ఎప్పుడు సంతకము చేసేవారు. నిశానీదారుకాదు. కాబట్టి సదరు వ్రేలుముద్ర కాగితముల పైన ప్రోనోట్లు, డాక్యుమెంట్సు వగైరాలు కల్పించినా ఆస్తి అపహరించవలెను అనే ప్రయత్నములో నున్నట్లు తెలుస్తున్నది. తేలు నా భర్తగారు చనిపోకపూర్వము ఆయన యెట్టి ఋణములు చేయలేదు. ఆయన ఆస్తిని సరించి నాకు సెటిల్ మెంటు వ్రాసి యిచ్చిన దస్తిలను యెట్టి వినియోగమున్నూ చేసియుండలేదు. ఆయన వ్రేలుముద్ర కాగితములపైన యెట్టి డాక్యుమెంట్సు సృష్టించినను నమ్మగానినా ఆస్తిని గాని యెంతమాత్రము బాధించనేరవనిన్నీ స్పష్టము చేసినందున అందుకు తోడ్పడినవారంతా సివిల్ క్రిమినల్ చర్యలకు పాత్రులగుదురని యిందుమూలముగా తెలియపరచడమయినది.

లంక వెంకమ్మ నిశానీ.

అస్తికము

కొత్త టిల్ పారోజరీ సూపెనిట్లు, 5. B. H. P. ఫీడరు ఆయిల్ ఇంజిన్ సంపూర్ణమైన, 50 ft. కెక్షను కెలిగిన గట్టి సులతో సహా. Apply to:-
KESIRAJU SRIRAMULU,
Agent: Hindu & Andhrapatrika,
Tadepalligudem.

ఎన్నికనోటీసు

సెంట్రల్ అసెంబ్లీ
మద్రాసు నార్త్ ముస్లిం

అనంతపురములో భూస్వామియగున్న ఆల్ యిండియా ముస్లింలీగ్ కౌన్సిల్ మెంబరున్ను, ముస్లింలీగ్ టిక్కెటు మీద యెన్నికకు అభ్యర్థిగా నిలిచినవారున్ను అయిన శ్రీ కే. ఎం. రహమతుల్లాగారు, తన అభ్యర్థిత్వమును బలపరచవలసినదిగా, నియోజక వర్గములోని ఓటర్లందరికి కోరుచున్నారు.

ప్రజలకు వారు చేసిన యితర సేవలు: డిస్ట్రిక్టు యెడ్యుకేషనల్ కౌన్సిల్, డిస్ట్రిక్టు సెకండరీ యెడ్యుకేషన్ బోర్డు ప్రెసిడెంటుగాను, మునిసిపల్ కౌన్సిలర్ గాను, ఆంధ్ర & మద్రాసు విశ్వవిద్యాలయములలో సభ్యులుగాను, మద్రాసు లెజిస్లేటివు అసెంబ్లీ సభ్యులుగాను పనిచేసియుండిరి.

నోటీసు

వేలూరు డి॥ ము॥ కోర్టు
O. S. No. 16/1944.

వాది:—కె. టి. అప్పాదురై శెట్టి.

ప్రతివాదులు:—1. ఎస్. రామలింగయ్య (died), 2. మైనరు సత్యనారాయణ, S/O D. 3. మున్చర్ల అచ్చమ్మ, D/O D. మైనరుకు గార్డియన్ తల్లి 3 వ ప్రతివాది. వీర్ల సాకిన్ మదనపల్లి.

పైకేసులో 1 వ ప్రతివాది; రామలింగయ్యగారు గతించినందున వారికి 2, 3 నంబర్లను వారసులుగా చేర్చి పైకేసును జరిపించవలెనని వాది దరఖాస్తు చేసుకొనియున్నాడు. అది 25-10-45 తేదికి వాయిదా వేయబడివున్నది. ఆరోజు తాము ఉదయం 10 గంటలకు కోర్టులో హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలసినది. లేనంతట వాదిపరం మీరు లేకనే తీర్మానించబడును.

ఇట్లు,
వేలూరు 17-10-45 } ఎం. తిరువెంకటాచార్లు
వాది ప్లీడరు.

SONAL సోనాల్

గజ్జి, పక్కులు, యెగ్జిమ, మొటిమలు తదితర చర్మవ్యాధులకు బాగాపనిచేయును.

ఏజంట్లు
T. N. C. NAGALINGAM PILLAI & SONS,
CHEMISTS, MADURA.

BIO - SARASA
బయోసరస

రక్తమును శుద్ధిపరచు
టానిక్.



ధరల తగ్గింపు

యెక్సుపెల్లర్ విడిభాగాల ధరలు చాలతగ్గింపబడినవి. అసలు చిమ్నీదైమండ్ యెక్సుపెల్లర్ భాగాలు బెజవాడలో అమ్మకమునకు సిద్ధముగా వున్నవి.

ప్రెస్సింగ్ వరం ధరలు.
3¾ — రు. 30 2½ — రు. 25
కోర్ — రు. 65
పోల్ ఏజంట్లు
కె. యల్. నరసింహారావు
అండ్ సన్సు, బెజవాడ.

ఏడురోజులలో ఆశ్చర్యకరంగా వయస్సావం ప్రాప్తిస్తుంది. అయితే యీ విధు రోజులలోను అతిజాగ్రత్తగా నిగ్రహంతో వుండకపోతే, మంచులోని వహీమా వ్యర్థం కావుంది. మొదటిరోజునే మీకు అద్భుతఫలితం కనపడిస్తుంది. మీరు దాన్ని భద్రపరుచుకుంటే, కొన్ని సంవత్సరాలవరకు యౌవనోత్సాహాలలో ఏ లోపమూ కలగదు. ఇది రెండు మందులు. వీటికి "రిజువెనా" అని పేరు. మంచు మొదటి మోతాదే అద్భుతంగా పనిచేసి, సంపూర్ణమైన మార్పులు కనుపిస్తున్నవా అనిపిస్తుంది.

మొదటిరోజునుంచే, యీ ఔషధగుణం ఆశ్చర్యకరంగా పొందుతారు. ఎర్రని, స్వచ్ఛమైన రక్తం శరీరమంతటా ప్రవహించి, నూతనోత్సాహం, బలం కలుగుతవి. ఈ ఔషధం ఆరోగ్యవంతులుసేవిస్తే, చిరకాలం తమయౌవనం నిలుపుకోలుగుతారు

పూర్తికోర్సుకు మందు వెల రు. 5. పోస్టేజి 11 అణాలు అవసరం.

ఈమందు ఆత్మనిగ్రహం సంపూర్ణంగా పాటిస్తామని వాగ్దానం చేసినవారికే పంపబడుతుంది. వివరములకు,

AKSIRI DAWAKHANA, (A. M.)
Kalan Mahal P. B. 41, DELHI.

వారి సాగసును మించిన శోభ



ఖటావ్ మెకన్జి
స్పిన్నింగ్ & వీవింగ్
కం. లి.

మిల్లు: బైకుల్లా, బొంబాయి. ఆఫీసు: లక్ష్మి బిల్డింగ్, బల్లార్డ్ పైర్, పోర్టు, బొంబాయి.

KM 61

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్
(ఇండియా) లిమిటెడ్.

వారు తమ ముఖ్యమైన సరుకులకు మద్రాసు రైలుప్యాసుకు ధరలు అప్పుడప్పుడు ప్రకటించుచుందురు.

బోకు వ్యాపారస్తులు, అధికలాభములు పొందకుండ చిల్లర కొనుగోలుదారుల రక్షణకై యీధరలు ప్రకటింపబడుచున్నవి. కాని సరుకులు విరివిగా దొరకునని కాదు.

దిగువ తెలిపిన ధరలన్నియు 112 పౌనులకు నిర్ణయింపబడినవి. ఇవి ఖాయముకావు. బోకువర్తకులకు కొనుగోలుదారులకు ఇదివరకే సరాసరి సరుకులు ఇవ్వబడుచున్నవి. గాన సరుకులకు వ్రాసినను గమనింపబడవు.

వాశాలి సోడా (అర్ధచంద్రమార్కు)	200 పౌనులబస్తా	రు. 17	3	0	
ముగాడి సోడా	,, ...	8	1	0	
తినే సోడా	,, ...	13	14	0	
వెలిగారం ...	...	41	9	0	
మైలతుత్తం (బ్రిటిష్) ...	...	45	14	0	
నవాసాగరం (పొడరు) No. I. F. W.	...	26	2	0	
నవాసాగరం (ఖడ్డీలు) ...	...	44	9	0	
నవాసాగరం (విళ్లలు) ...	...	46	1	0	
రొట్టెలఖారం (పొడరు) ...	...	38	6	0	
రొట్టెలఖారం (గడ్డ) ...	...	44	1	0	
కాల్షిక్ సోడా (గడ్డ) (సి) ...	...	18	5	0	
కాస్టిక్ సోడా (ఫ్లేక్) (సి)...	...	20	13.	0	
సోడియం నైట్రేట్ (సి)...	...	26	12	0	
బ్లీచింగ్ పౌడరు (సి)...	...	12	8	0	
లిక్విడ్ క్లోరిన్ (సి)...	...	0	9	6	పౌనుకు
హైడ్రోసల్ఫైట్ ఆఫ్ సోడా (సి)	...	88	6	0	
సోడియమ్ సల్ఫైడ్ U. K.	...	19	1	0	Cwt.
ఎని హైడ్రస్ అమ్మోనియా ...	...	1	7	6	పౌనుకు
బోరిక్ యాసిడ్ 1 పౌను పొట్లములు	...	81	12	0	
బోరిక్ యాసిడ్ 112 పౌనుల పీపా	...	64	14	0	
ఎసిటిక్ యాసిడ్ గ్లేసియల్-కనాడాది 415 పౌనులపీపా పౌ॥	...	0	12	0	

(సి) అను గుర్తుపెట్టిన సరుకులు గవర్నమెంటువారిచే కంట్రోలుచేయబడినవి.

బ్రదర్ టన్ వారి హైడ్రోసల్ఫైట్ ఆఫ్ సోడా, ఫార్మసల్కు యిండియాలో యింపీరియల్ కెమికల్ యిండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్‌వారు సోల్ సెల్లింగు యేజంట్లు అయి యున్నారు.

బియ్యం, పిండి మిల్లు యజమానుదారు
యెమెరీ వాడుకదారు అందరికి
"అలిరాక్స్" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్స్" సరియైన యెమెరీ

"అలిరాక్స్" సప్లయి డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:
THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.
ఇతర వివరములకు:—
M/s. GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No .42, : : MADRAS.

సుకుమారమైన చర్మానికి
యెక్కువ రక్షణ కావాలి
ప్రతి కోమలమైన శిశువు చర్మాన్ని కూటి
కూర సబ్బు Cuticura Soap కాపాడును.



కూటి కూర సబ్బు
CUTICURA SOAP

సంపాదక లేఖలు:

పంచ బలములు

ఆంధ్ర,

పంచ బలముల విషయమై వైద్య లోకమున చాలా విభిన్నాభిప్రాయము లున్నవి. గ్రంథములలో బల, అతిబలా, వాసిబలా, నాగబలా, బహుబలా అని అయిదు రకములుగా చేర్కొనబడినవి. బల అను ఓషధికి మూలపుగడ్డను చాలామంది స్వీకరించుచున్నారు. తక్కిన బలలకు స్వీకరించవలసిన వేరో చాలామందికి తెలియుటలేదు. గావున వీటిని గ్రంథ రూపముగా వ్రాయదలచినాను. ఇందు అనేకుల అభిప్రాయములనుకూడా తెల్పవలచినాను గావున ఆంధ్ర వైద్యులందరూ దీనిపై యేవేవి వాడవలసినవి వాడేర మనుహరమాత్ర, బెజవాడ బలాసమునకు అంపగోరుచున్నాను. యిట్లు,

వైద్యశ్రీ) ప్రకాశచంద్ర శతపథి.

* * *

పుస్తకాలులేని చదువు

శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు యిలా తెలుపుచున్నారు:

హైస్కూళ్ళు తెరచి నాల్గవ వారము బాటుచున్నది. బెజవాడ గవర్నరుపేట మ్యునిసిపల్ హైస్కూలులో ఒకటి, రెండు సాంఘికము ఇంగ్లీషు, తెలుగు పాఠ్య పుస్తకాలు ఇంతవరకూ రాలేదు. అందువలన పాఠాలు జరగటంలేదు. ఇప్పట్లో పుస్తకాలు వచ్చేసూచనలేదు. అధికారులు యీ విషయం గమనించినట్లులేదు. మూడునెలల పరీక్షకాలంకూడా దాటినది. ఇప్పటికైనా ఆ పుస్తకాలకు బదులు వేరే పుస్తకాలు ఏర్పరచి వందలకొలది విద్యార్థుల చదువు చెడకుండా చూడవలెను.

* * *

బంగాళాదుంపలసాగు

గుంటూరుజిల్లాలో కోవూరు, రాంభట్ల పాలెం గ్రామాదులలో బంగాళాదుంపల సాగుచేయ వలసిందని, అందుకు ప్రభుత్వం రైతులకు విత్తనాలు వగైరాలు సప్లయి చేయుననీ వ్యవసాయశాఖా డిమాన్‌స్ట్రేటరులు చెప్పినమాటల నమ్మి రైతులు ప్రకారం పొలాలను తయారుచేసుకొని, ఎరువు కట్టి విత్తనములకు వెళ్లగా అధికారులు ఈ స్కీమును ప్రభుత్వంవారు రద్దుచేసిరని చెప్పినారుఅనీ ఇందువల్ల రైతాంగం తీవ్రంగా నష్టపడిపోయిందనీ, వెంటనే మొదటఇచ్చిన హామీప్రకారం అన్నీ సప్లయి చేయవలసిందని గుంటూరు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అంచె జగన్మోహన రావుగారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

* * *

ఆయుర్వేద వైద్యులందరు కాంగ్రెసుకే వేట్లనివ్వండి

డా॥ ప్రకాశచంద్ర శతపథిగారు ఇలా తెలుపుచున్నారు: ఎన్నికలు వస్తున్నవి. దేశంఅంతా కాంగ్రెసే అని నిరూపించి దేశీయసంస్థ ద్వారా దేశీయవైద్యాన్ని అభివృద్ధి పరచవలసిఉంది. కాంగ్రెసు మహాసంస్థద్వారా తప్ప మరేసంస్థద్వారా గూడ దేశీయవైద్యాభివృద్ధి జరగదు. ప్రకాశం, పట్టాభిగార్లు ఆయుర్వేద వైద్యాభివృద్ధికై సర్వవిధాలా సహాయం చేస్తామని వాగ్దానం చేశారు. ఆంధ్ర ఆయుర్వేద వైద్యులందరూ కాంగ్రెసునే బలపరచగోరుతున్నాను.

* * *

జాతీయ వాదులనే ఎన్నుకోండి

మొహమ్మద్ అయ్యూబ్‌ఖాన్‌గారు నిడదవోలునుంచి ఈ రీతిగా విజ్ఞప్తి చేస్తున్నారు:-బ్రిటిషువారి వద్దనుంచి రావలసినది యావత్తూ ఖండితంగా వసూలు చేసుకొనే స్థితిలో భారతదేశం ఉంది. ఈ అఖండ భారతావనిని హిందువులు పరిపాలించడమా? లేక ముస్లింలు పరిపాలించడమా? అనే సంకుచిత ప్రశ్నను విడనాడి దేశీయులు పరిపాలించడమా? లేక విదేశీయులు పరిపాలించడమా? అనే విశాలమైన సమస్యను ఆధారము చేసుకొని, మన జాతీయ పోరాటాన్ని నడిపి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టినదో పరాయి సంకెళ్లు బలపడుచున్నవి. మరొక అర్ధశతాబ్దము దాకా పొనిసత్వకులో మనము తప్పక బాధపడవలసి వస్తుంది. కాన, ఎన్నికలను ప్రశాంతముగా నడిపి జాతీయవాదులను, త్యాగులను మాత్రమే తమ ప్రతినిధులుగా ఎన్నుకో ప్రజలకు నా విజ్ఞప్తి.

* * *

చెన్నపట్నం జిల్లా ఆంధ్రమహాసభ

చెన్నపట్నంజిల్లా ఆంధ్రమహాసభా ఎన్నికోర్కెగా శ్రీ లెట్టా వెంకటరాఘవాచార్యులు ఇలా వ్రాస్తున్నారు:

చెన్నపట్నంలోని ఆంధ్రమహాసభా ప్రాథమిక సభ్యుల సర్వసభ్య సమావేశము 23 వ తేది మంగళవారం సాయంకాలము 6 గంటలకు సుబ్రహ్మణ్య మహాజనసభాహాలు (మౌంటురోడ్డు)లో జరుగును. 25 వ తేదిలోపల ఆంధ్రమహాసభలో సభ్యులుగా చేరినవారు మాత్రమే ఓటర్లుగా నమోదులయుదురు.

రాష్ట్రంలో కాంగ్రెసు సంఘటన

ఉరుటూరు

కనుమూరుపరంతాలూకా ఉరుటూరులో ఈ 14 న బాలకాంగ్రెస్ సేవకుల సమావేశం ఐ, గంధ్రామమునుగారి అధ్యక్షతను జరిగింది. నల్ల బల్లె సోమిరెడ్డిగారు అధ్యక్షులుగా, సోమము సంకటనారాయణ రెడ్డిగారు ఉపాధ్యక్షులుగా, బండారు సిద్దన్నగారు కార్యదర్శిగా, షేక్ మదారు సాయిగారు సహాయకార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి

పిడపర్తిపాలెం

కొల్లిపర శిర్కాకాంగ్రెస్ వర్కర్ల సమావేశం ఈ 14 న ఆరిమందు పోలిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. పుచ్చా వంకట కృష్ణయ్యగారు పతాకోత్సవం చేశారు. రామన్న ఎన్నికలలో కాంగ్రెసుప్రచారం చెయ్యడానికి తీర్మానించారు.

శనివారప్పేట

కాంగ్రెసు అభిమానుల సంఘ అధ్యక్షుడ్యాన ఈ 15 న సభజరిగింది. చెరుకువాడ వెంకట నరసింహంపంతులుగారు ఉపన్యసిస్తూ కాంగ్రెస్ మహాసంస్థ సర్వేజనాః సుఖినోభవంతు, అనే సూత్రానికి అనుగుణంగా పాటుపడుచున్నది. ఆ సంస్థకు ఆటుపట్టు అయిన నిర్మాణ కార్యక్రమం స్వయం పోషకత్వంవల్లా, మానవసేవవల్లా అందరికీ తిండీ గుడ్డ విద్య వైద్యసహాయం ఏర్పరచటానికి సాయపడుచున్నది. నేడు కాంగ్రెస్ మంత్రిపదవులను స్వీకరించడం పదవులకోసంకాదు. ఆ సంస్థ ఆశయాల కనుగుణ్యంఅయిన కార్యక్రమాన్ని అమలు పరచి పునర్నిర్మాణంచేసి జాతీయోద్యమానికి తోడ్పడడానికేను అనిచెప్పారు. వట్లపట్ల గంగరాజు, కవులూరి వెంకటేశ్వర రావుగార్లు మాట్లాడారు.

బెజవాడ

జాతీయ క్రైస్తవ కాంగ్రెస్ సమావేశం అప్పికట్ల జోసెఫ్‌గారి అధ్యక్షతను సమావేశమైంది. గాంధిజి నాయకత్వంలో విశ్వాసాన్ని సభవారు చాటారు. అప్పికట్ల జోసెఫ్‌గారిని అధ్యక్షులుగా, యీ. ఆనందరావుగారిని కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికజరిగినవి.

తెనాలి

చావలి సూర్యనారాయణంగారు ఇలా తెలుపుకున్నారు: గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘంవారు తెనాలిలో ఈ 9 న సమావేశమై గుంటూరు పట్టణ కాంగ్రెస్ సంఘాన్ని రద్దుపరచి, అన్నాప్రగడ కామేశ్వరరావుగారు అధ్యక్షులుగాను, చావలి సూర్యనారాయణగారు కార్యదర్శిగానూ 9 సరు గల ఒక సంఘాన్ని ఏర్పాటుచేశారు. కొండ వెంకటప్పయ్యగారు, తీరం సుబ్బారావు, కె. సంపత్‌కుమార్, మద్ది వెంకటరంగయ్య, కొమ్మినేని సీతారామయ్య షేక్ గాలిబ్ సాహెబ్, ఎస్. బాలకోటయ్యగార్లు గల కార్యవర్గాన్ని ఏర్పాటుచేశారు.

మండపేట

కోటమర్తి చిన రఘుపతిరావుగారు అధ్యక్షుడుగను, దంతుర్తి దత్తాత్రేయ శాస్త్రిగారు కార్యదర్శిగను నాశం చిన సుబ్రహ్మణ్యం, కామిశెట్టి గనిరాజుగారలు సహాయ కార్యదర్శులుగను మండపేట పట్టణకాంగ్రెసు సంఘం ఏర్పాటైనది.

ఎన్నికలలో కాంగ్రెసు సేవ

విద్యార్థి కాంగ్రెసు ఏర్పాట్లు

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశం బెజవాడలో అక్టోబరు 8 న జరిగినపుడు ఎన్నికలలో విద్యార్థి కాంగ్రెసు వర్కర్లు కాంగ్రెసభ్యర్థులకు సాయపడే నిమిత్తము కె. కృష్ణారెడ్డి, ఎ. యస్. ఆర్. కృష్ణ, డి. అశ్వత్థప్ప, కె. సుబ్రహ్మణ్యతిలక్, డి. పిచ్చయ్యగారలును ఉపసంఘంగా ఏర్పాటు చేశారు. ఈ ఉపసంఘంవారు అన్నిజిల్లాలలోను పర్యటనచేసి కాంగ్రెసుసంఘాలకుసహాయం గావిద్యార్థి కాంగ్రెసుదళాలనుస్థాపిస్తారు.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు వర్కర్ల సమావేశం బెజవాడలో 7 న జరిగినపుడు సంస్థకు సంబంధించిన అనేక విషయాలు ఆలోచించుకొని వచ్చే ఎన్నికలలో శక్తికొలది కాంగ్రెసభ్యర్థులకు తోడ్పడ నిశ్చయించారు.

ఈ దిగువ కార్యక్రమము జరుగును.

నవంబరు నెలలో గుంటూరులో జరుగనున్న ఆంధ్రమహాసభకు 40 మంది ప్రతినిధులను పంపుకొనుట.

మహాసభకు అధ్యక్షునిపేరు సూచించుట.

పై మహాసభకు 4 గురు స్థాయిసంఘ సభ్యులను ఎన్నుకొనుట.

చెన్నపురిజిల్లా ఆంధ్రమహాసభకు నూతన కార్యవర్గమును ఎన్నుకొనుట.

ప్రతినిధులుగా నిలవగోరువారు, ఒక రూపాయి రుసుముతోను స్థాయిసంఘ సభ్యులుగ నిలవగోరువారు రెండురూపాయిల రుసుముతోను దరఖాస్తులను 22 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలలోగా 121, ఆనియప్ప నాయకన్ వీధి జార్జి టవును చిరునామాకు అందజేయవలయును. రుసుముతోరానిదరఖాస్తులు అంగీకరింపబడవు. ఏకారణముచేతను రుసుము వాపసు చేయబడదు.

TOP OF THE CLASS



ఉత్తమ రకము
డబ్బుకు తగిన
నాణ్యము కోరే
వారికి నచ్చినది.

5 అణాలకు 10
స్థానికంగా సన్న
పున్నచోట అధికము.

WILLS'S NAVY CUT
CIGARETTES

NG/20



"కనుక నీవు నిలువచేసిన ధనములో సగము భాగముతో ఒక స్థలమునుకొని, తక్కిన సగముతో దుస్తులు, సగలు ఇత్యాది చిల్లర వస్తువులు కొనియుంటివి. అవును. అప్పటికి ధరలు హెచ్చుగుచున్నవి. నీవు గూడ సరకును తరుణములోకొని హెచ్చు ధరలకు తిరిగి అమ్మి సులభముగా డబ్బు చేయవచ్చుననియనుకొంటివి. కాని, ధరలు పెరుగుటకు బదులు రానురాను తగ్గుటవలన నీకెంతో ధననష్టము కలిగినది. ఆ సమయమున నేను నీకు అట్లగునని చెప్పియేయుంటిని." విషయములను బాగుగ తెలిసిన వాడూ, నేర్పరియైన వ్యాపారస్థుడూ గనుక బ్యాంకు మేనేజరు నష్టకరములు నిలుకుటేనివి తన మార్గముల పెట్టబడిని పెట్టవలదని హెచ్చరించెను, ఏలనన ధరలయొక్క ధోరణిని బట్టి చూచిన అవి రానురాను క్షీణించునుగాని, హెచ్చవు. నేడు గూడ వాని సలహా అదియే. నీయొక్క బ్యాంకు మేనేజరునడిగిచూడుము.

రేపటికై నేడే జాగ్రత్త వహింపుము
చేతనైనంత పొదుపు చేయుము

నేటి పెట్టుబడులలో ప్రశస్తమైనవి. భద్రమైనవి. ఏవియన:- నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులు సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు ప్రభుత్వపు అప్పులు ఇన్‌స్యూరెన్స్. కోఆపరేటివ్ సొసైటీలు పోస్టుఆఫీసు సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్లు నీ ధనమును, భూమి, ఆస్తులు, ఇండ్లు, తయారు వస్తువులు సరకులు సగ నాణ్యములు కొనుటలో పెట్టించకము. వాని ధరలు తగ్గిపోవుటకు అవకాశమున్నది. భవిష్యత్తునకై భద్రముగానిలువ చేయుము. చేయగలిగినంత నిలువచేయుము. కాని నీవు నిలువచేసిన ధనమును, భద్రమై, నీకు అవసరమగునప్పుడు అందుబాటులోనుండువానిలో పెట్టుబడిపెట్టుట మాత్రము జప్తియుండు ఉంచుకొనుము

గవర్నమెంటు అఫ్ ఇండియా ఫైనాన్సు డిపార్టుమెంటు వారిచే ప్రచురింపబడినది.

AAA 151

ఇంకీయూలో తయారగు కలాన్నిటిలోకి పూర్వవస్తువైనది. శ్రేష్ఠమైనది. మంచి ప్రెసకాపీయింగు కలా తయారుచేయుదాము. నాలుగు కాపీలకు గ్యారంటీ యివ్వబడును. వ్రాతకు, ఫౌంటెన్ కలాలకు, ప్రెస కాపీయింగుకు, రబ్బరుస్టాంపులకు అన్నిరంగులలో దొరకును.

సోల్ ఏజంట్లు: ది న్యూ స్టార్ అండ్ కంపెని, 73. నారాయణప్పెనపేట వీధి. మదరాసు.



డాక్టర్లు చేయగలిగిన సేవ

మీ డాక్టరు, మీ పక్క ఇంటివారి డాక్టరు, మీ యెదురింటి వారి డాక్టరు కలిసి వారి జ్ఞానానుభవాలను వుమ్మడిగా చర్చించి వినియోగపరిచినట్లయితే అందువలన మీకూ, మీ ఇరుగు పొరుగువారికీ యెంత మేలుకలుగును?

ఆంధ్రా ఫార్మెస్యూటికల్ వర్క్సు లిమిటెడ్ సరిగ్గా అలా వుమ్మడి చేయటంవలన కలిగిన ఫలితమే. యీ రాజధానిలోని కొన్ని వందలమంది డాక్టర్లు వుమ్మడిగా కృషిచేయటంవలన 1937 సం॥ లో యీ సంస్థ ప్రచారములోకి వచ్చినది. అనేక సంవత్సరములు విశేష అనుభవమున్న ప్రసిద్ధ డాక్టర్లు దానికి డైరెక్టర్లుగా వున్నారు.

మనుష్య అవసరములను పరిపూర్ణముగా గుర్తెరింగిన ఇంటికి ప్రత్యేకమైనదీ మీకు లభించగలదు. అత్యంతశాస్త్రీయముగా చేయబడిన ఈ కంపెనీవారి నాణ్యమైన ఇంజక్షన్లు, వివిధరకాల మందులు మంచి గుణమియ్యి కలిగి, డాక్టర్లందరికీ మిక్కిలి ప్రయోజకరముగా ఉన్నవి.

ఆంధ్రా ఫార్మెస్యూటికల్ వర్క్సు లిమిటెడ్,
బెజవాడ

AP 24

సైనింగ్ స్టార్ డైమెండ్సు (రిజిస్టర్డు)

	ధరలు:
పెద్దవైన 100 స్టోనులకు	రు. 23
2½. 3. 4	.. 18
5. 6. 7	.. 16
8. 9. 10	.. 13
11..50	.. 11

ఫ్యాన్సీ నగలకు ప్రత్యేకముగా చేయబడినవి.

కే. ఆళగియ మనవాళన్ శెట్టి అండ్ కో,
పరాపు వ్యాపారం, తిరుచినాపల్లి.

తిరిగి ప్రారంభం



మామూలు సప్లయిలు

పౌరుల పాదరక్షలు ఇండియా అంతటను
మా హోల్‌సేల్ డీలర్లకు మామూలు
సప్లయిలు తిరిగి ప్రారంభమయినవి

ఇపుడే ఆర్డర్లను
పంపుడు.

B.S.C. QUALITY SHOES

PRODUCED BY Bata SHOE Co Ltd BATANAGAR

ఆంధ్రరాష్ట్రీయ బ్రాహ్మణ మహాసభ

గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారి అధ్యక్షోపన్యాసం

బెజవాడ, అక్టోబరు 16:

నేను మహాసభ కార్యకర్తలు నంగీకరించినప్పటినుండియు నా మిత్రులు పలువురు తికులసంఘములు కూడునా? యని నన్ను ప్రశ్నించు చున్నారు. ఈ సందేహమే మన దేశీయులలో చాలమందిని బాధించుచుండును కావున నిందుగూర్చి ముందుగ బ్రస్తావించెద.

ఈ ప్రశ్నకు సమాధానము

1. బ్రాహ్మణవర్గము కేవలమొక కులవర్గము మాత్రమేకాదని నాయభిప్రాయం. బ్రాహ్మణత్వము కేవలమొక మతమే! ఈ దేశమందు "హిందూ"మత మనబడు మతము నిజముగ బ్రాహ్మణ ధర్మమే. ఆ రహస్యమును మనవారింకను గ్రహింపమి చేతనే మనహైందవ సంఘమింకను వలయు అభ్యున్నతికి రాజాలకున్నది.

2. ఇం దగ్రవర్ణ మనబడు బ్రాహ్మణ వర్ణము నొకశాఖగ బరిగణించుటలోనే నాకు తప్పేమియు నగపడదు.

బ్రాహ్మణసంఘము కాలానుగుణ్యమగు కొన్ని కట్టుబాటులతో తిరిగి ఉనికిలోకి వచ్చినగాని, దేశమే బాగుపడుట దుస్సాధ్యము. ఏలయన, ప్రస్తుత పరపీడన, బారిద్ర్యాది, యీతిబాధలకు ప్రస్తుత బ్రాహ్మణుల అబ్రాహ్మణికమే ముఖ్యకారణమని నా యభిప్రాయము.

సంఘమందు తినవర్గ నిర్మాణము, వర్గసంస్కారము, చైతన్యముచే నితరులకు గూడ మార్గదర్శకులు కావలసినది, మొట్టమొదట బ్రాహ్మణుడు. అట్టి స్వధర్మ నిర్వహణమునకై మన యీ ఆంధ్రబ్రాహ్మణ మహాసభ ముందంజ వేయుగాక!

సమన్వయ మార్గము

ఈ సందర్భమున నా గురుతుల్యులగు శ్రీ ఆంధ్రరత్నము మన స్వధర్మ నిర్వహణముపట్ల నడివిన రెండు మాడు మాటలు మీకు జ్ఞాపకపరుప సాహసించుచున్నాను. ఈ మాత్రములను మీ రిష్టపడే అంగీకరింపవలెనని నేను కోరను. కాని వీనిగూర్చి విచారింపుడని మాత్రము నామనవి. (1) మన సంఘమందె ప్రస్తుత దేశకాలపాత్రత ననుసరించి తిరిగి యొక వర్ణ విభజన యవసరము. దీనికి కీలకము "గుణకర్మ విభాగశః" (2) ఇతియగాక ప్రస్తుత ప్రపంచపరిస్థితిలో మన బ్రాహ్మణ ధర్మము ప్రపంచమతము లన్నిటిని సమన్వయ పరచుకొనుట యత్యావశ్యకము. కావున లోగడ శ్రీ శంకరులు బౌద్ధమతము నెదుర్కొనుటకై శ్రీ కృష్ణుని యనంతరము బుద్ధుని నెటుల తొమ్మిదవ యవతారముచేసెనో, అటులనే యిప్పుడు క్రీస్తు, మహమ్మదులనుగూడ మన అవతార పరంపరలో జేర్చి, బైబిల్, ఖురానలు మరి రెండు పురాణములగ నొనర్చి యథాప్రకారముగ "శ్రుతిప్రమాణము" అను సనాతన ధర్మసూత్రమున కనుగుణ్యముగనే మరియొక మతసమన్వయ మేర్పరచుట. (3) ఈ మున్నగు విధినిర్వహణమునకై పరాశర స్మృతికి బిమ్మట నింకొక నూతన "బ్రాహ్మణస్మృతి" నేర్పరచుట. ఈ మూడింటి గూర్చియు తామచిరకాలమునే యోచించి, దేశమునకును, ప్రపంచమునకును మానవస్మృతి ధర్మములయందు మీరు మార్గదర్శకులు లయ్యెదరుగాక యని కోరుచున్నాను.

మన కర్తవ్యము

ఇట్టి పరిస్థితులలో మన కర్తవ్యమేమి?

ఎన్నికలలో బ్రాహ్మణ వర్గము వర్గరూపేణ పాల్గొనుటకు మన కింకను శక్తి చాలదు. కావున యే పార్టీ వారితో నైనను సరే, మన యాచరణములకును, దేశక్షేమమునకును భంగము కానీకిరీతి మనము తోడ్పడుటయే మన కర్తవ్యమని తోచును. ఇందు గూర్చిన లోతు విషయముల నింకను పరిశీలించి యవసరమగు నిర్ణయములు చేయుట కొక చిన్న ఉపసంఘమును నియమించుట మంచిదని నా యభిప్రాయము.

ఈ యెన్నికలకంటె ముఖ్యమగు విషయ మేమనగా:—ఈ యెన్నికల యనంతరము నిర్మించవలసిన రాజ్యాంగ నిర్మాణము. ఈ రాజ్యాంగ మెటులుండవలెనో? యని పలువురు రాజకీయవేత్తలిదివరకే కొన్ని పరిశోధనలను సల్పిరి. దేశబంధు దాసు గారొక స్వరాజ్య విధానమును, హిందూమహాసభ వారొక విధానమును, సప్రూకమిటీ యొక సూత్రమును, ఎం.ఎన్. రాయిపార్టీ వారొక రాజ్యాంగమును సూచించిరి. శ్రీ గాంధీమహాత్ముని సలహాల ననుసరించి క్రిప్సుపథకం అగర్వాలా గారి కొక విధానమును సిద్ధపరచుచున్నట్లు వింటిమి. అచిరకాలముననే కాంగ్రెసు వారును, ఇతర రాజకీయపార్టీలును ఇందు గూర్చి శ్రద్ధవహించక తప్పదు. అందుచే ప్రతి, స్మృత్యాది జ్ఞానసంపన్నులగు మీబోంట్లు, మన సాంప్రదాయ పరిచయముతో, మన శాస్త్రసమ్మతముగను, ప్రస్తుత కాలానుగుణ్యముగ, భావిభారత రాజ్యాంగ నిర్మాణ విషయములనంతవరకో యను అంశముపై, తమ సలహాల నొసంగెడితో ధర్మబద్ధమును హర్షణీయమగు మన యభిప్రాయములను తమ భక్తితో, గౌరవముతో, శ్రద్ధతో గమనించవలసినవు. ఇందుగూర్చి నేను గ్రహించిన కొద్ది యంశములను మీ యెదుటబెట్ట సాహసించుచున్నాను.

పాశ్చాత్య పార్లమెంటరీ విధానము గాని, రష్యన్ సోవియెట్ విధానముగాని మన కౌదర్మప్రాయములు కావలవు. మన భావి రాజ్యాంగము భారత సంప్రదాయములకును, నీతికిని, ప్రస్తుత పరిస్థితులకును అనుగుణ్యముగ నుండవలెను. రాజనీతిలో మన సాంప్రదాయముల నెలుంగుటకు మనము మన శాస్త్రములను ఈ దృష్టితో పరిశీలించుట యవసరము.

"స్వామ్యమాత్యో పురం రాష్ట్రం కోశదండౌ సుహృత్తథా। సప్తప్రకృత యోహ్యేతాః సప్తాంగం రాజ్యముచ్యతే"॥

అను మనుసూత్రము ఈ కాలమందంతవరకు ఆచరణీయమో మన మాలోచించవలెను. రాజు, మంత్రులు, సేనాధిపతులు మున్నగువారల గుణపరీక్షకు మన్వాదులు సూచించిన నియమము లవశ్యమనుకరణీయములు. రాజధర్మములు, సంధివిగ్రహ విషయములు, కప్పములు వగైరాల గూర్చి మన పూర్వపద్ధతులను సాకల్యముగ నెఱుంగవలెను. పరమత్సభ్యులలో మను నియమములను గ్రహించుటయు నవసరమే హక్కులకంటె ధర్మ నిరతియందు మన మెక్కువ శ్రద్ధవహించవలయును.

ఆంధ్రరాష్ట్రవిషయము

ఈ సందర్భమున మన స్వరాష్ట్ర పరిస్థితులనుగూర్చి మనమించుక యోచించుట యు అవసరము. పాకిస్థాన మనగా కేవలము పంజాబు, బెంగాల్ రాష్ట్రములకు సంబంధించిన యుద్యమము మాత్రమేయని మీరుపేక్ష చెందకుందురుగాక! ఈ పాకిస్థానమందం తర్భాగముగ హైదరాబాదు, బీరారు, ఆంగ్లసర్కార్లు, రాయలసీమయు గలసిన ఖండమంతయు నొక ఉస్థానిస్థానము కావలయునని లోగడ ముస్లిమ్ లీగ్ వారి హరూన్ కమిటీ నివేదిక యందును, హైదరాబాదా యందలి ఇత్తిహాద్ ఉల్ ముస్లిమీన్ వారి తీర్మానములందును మన మెఱుగుదుము. ఇంతేకాదు. ఈ విషయమై ప్రస్తావన వచ్చినప్పుడు మహాత్మా గాంధీగారే శ్రీ జైనామ్ ప్రభువు ఆంధ్రులకు రాజే గాక భారతదేశగుర్వర్తియైనను తమకు సమ్మతమేననియు, అట్టి జైనామ్ రాజ్యము కేవలము స్వరాజ్యము కాక పోయినను నాటికి నూరుపాళ్లు స్వదేశరాజ్యమే యనుననియు, లోగడ కీ॥ శే॥ నవాబ్ యూర్జంగు బహదర్ వారికి ప్రత్యుత్తర మిచ్చుచు తమ హరిజన్ పత్రికలో మహాత్ముడు వ్రాసెను. కావున ఈ ఉద్యమముతో మనకెట్టి సంబంధమును లేదని మీరు యేమరచి యుండక, మన స్వరాష్ట్రీయుల యొర్కయు, తెలంగాణ వాస్తవ్యులను 75 లక్షల మనసోదరాంధ్రుల యొక్కియు క్షేమమును గుర్తించి సత్వరాంధ్రరాష్ట్ర స్థాపనకు మీ రెల్లరును తమ సహాయ మొనర్చెదరుగాక యని కోరుచున్నాను.

అంగనిర్మాణమందు గ్రామ మే రాజ్యాంగ సౌధమునకు బునాది కావలయును. ఇచ్చటి పరిపాలన సమగ్రమును పంచాయతీ రూపమున నేర్పరచవలెను. ఈ పంచాయతీయందు గ్రామములోని అన్ని కులములు లేక వృత్తులకు ప్రాతినిధ్యమవసరము. ఇప్పటి "వార్డు"ల పద్ధతి అప్రాశస్త్యము అనుచితమునై యున్నది. కులవృత్తులే వీరికి నిజమగు ప్రతినిధులు. దీనివల్ల మన వార లిప్పుడింతగా కోరుదున్న ప్రతివానికిని ఒక వోటును పరిపాలనా సౌకర్యమును రెండును సమకూరును. రాజ్యాంగమును సవరణచేయుటకు పరిషద్విధానము మంచిది. ఈ రాజ్యాంగ నిర్మాణమున బ్రాహ్మణులు ప్రత్యేకించి తమ కట్టి హక్కులను నిరహాయించు కొనరాదు. బ్రాహ్మణుని త్యాగగుణమల్లనే మన భావి రాజ్యాంగ సౌధమేర్పడవలెను. అవసరమగుచో సడీచి మహాత్ములవలెనన నెన్నికలను గూడ మనము ధర్మసంరక్షణార్థమై యొసంగుటకు సంసిద్ధులగు కావలెను.

తీర్మానాలు

బెజవాడ, అక్టోబరు 16: శ్రీ గుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతను పై మహాసభజరిగినది. యీ తీర్మానాలు ఆమోదింపబడినవి. తుంగభద్ర ప్రాజెక్టును అమలులోకి తెచ్చి కరువు విచారణ సంఘమందు విశేష కృషిచేసిన సర్ శ్రీరామ రామమూర్తిగారిని యీ సభవారు ప్రశంసించారు. ప్రతిరాష్ట్రమందును ప్రత్యేకముగా ఆహార, గృహ, మంత్రులు ఏర్పడాలి. మహాసంకల్పమందలి భారతఖండైక్యతను బట్టి సందర్భంలోనూ సమర్థింపకూడదు. స్వదేశ సంస్థానాల కేరుతో కొత్త సంస్కరణలకు ఆలస్యపరచరాదు; సంస్థానాల సమస్యను ప్రత్యేకంగా పరిష్కరించవచ్చు, వెంటనే ఆంధ్రరాష్ట్ర మేర్పడేలాగ రాష్ట్రీయ బ్రాహ్మణులెల్లరూ ప్రయత్నించాలి. వచ్చే ఎన్నికలలో మహాసభ నిర్ణయాలకు భంగంలేని పద్ధతిని కర్తవ్యం నిర్ణయించుటకు మహాసభ స్థవహర్తలకు అధికారం ఇచ్చారు. తిరువాన్కూరు ప్రభుత్వవిద్యావిధానాన్ని యీ సభ బలపరుస్తున్నది.

పై సంవత్సరానికి గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారు అధ్యక్షులుగా సత్యనారాయణరావుగారు కోశాధికారులుగా సహాయక సభ ఎన్నుకోబడింది.

రాయలసీమ సహకారోద్యమ విచారణ సంఘం

అనంతపురం

సర్ యన్. గోపాలస్వామిఅయ్యంగారు చైర్మన్, ఏ. వేణుగోపాలరావుగారు కార్యదర్శి, ఆర్. సూర్యనారాయణరావు, బి. పి. రేడ్డిరెడ్డి, ఆర్. నాగన్నగౌడుగార్లు సభ్యులుగల రాయలసీమ సహకారోద్యమ విచారణ సంఘమువారు ఇక్కడ ఉన్న రెండురోజుల్లో సెంట్రల్ బ్యాంకు, టౌన్ బ్యాంకు, హోల్‌సేల్ స్టోర్సు మున్నగు వివిధ స్థానిక సంస్థల పరిస్థితులను తెలుసుకున్నారు. అధికారేతర సహకారోద్యమ సంఘమువారు సహకార ఉద్యమము అభివృద్ధి నందు ప్రబాదరణను పొందక పోవటానికిగల ముఖ్యకారణాలను కొన్నిటిని మెమొరాండం ద్వారా కమిటీకి తెలియజేశారు. కమిటీ అధ్యక్షులు వారు తెల్పినది సావకాశంగా విని, తగు రీతిని ప్రయత్నిస్తామని తెలిపారు. కమిటీ పెనుగొండ మీదుగా హిందూపురానికి వెళ్లారు.

హిందూపురం

పై కమిటీవారు ఈ 17 న ఇక్కడికి విచ్చేశారు. లేపాక్షిలో మకాంచేశారు. లేపాక్షిచుట్టు పక్కలవారు వారికి స్వాగతం సత్కారాలు చేశారు. కమిటీవారు పల్లెవాసుల జీవన అభివృద్ధి మార్గాలను విచారించి తెలుసుకున్నారు. ఈ 18 న హిందూపురం భూమితనఖా బ్యాంకుల విషయములోని ఇబ్బందులు వారికి తెలుపబడినవి. కట్టారు సుబ్బారావు, దొంతి భీమయ్యగార్లను కమిటీవారు కలుసుకొని సంప్రదింపుచేశారు.

పెనుకొండ

పై కమిటీవారు నిన్న ఇక్కడికి వచ్చారు. స్థానిక కోఆపరేటివ్ సంస్థలను తనిఖీ చేశారు. వీరి గౌరవార్థమై టౌన్ బ్యాంకి ఆవరణలో అల్పాహార విందు చేయబడింది.

విద్యార్థులకు గుడ్డ కొరత

కర్నూలుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ ఆర్గనైజరు సుంకం వెంకటరెడ్డిగారు ఇలా తెలుపుకున్నారు:- జిల్లాలోని విద్యార్థుల కష్టాలను నివేదించుటానికిగాను కర్నూలు పట్టణ విద్యార్థి ఫెడరేషను కమిటీ ఈ 13 న కలెక్టరు దగ్గరికి రాయబారం వెళ్లారు. విద్యార్థులు గుడ్డ కొరతవల్ల బాధపడుతూన్నారు. ప్రతి విద్యార్థికి 20 గజములగుడ్డ నివ్వాలి. హాస్టలు, హోటలు, ప్రత్యేకం గదులలోఉన్న రేషనుకార్డు లేని విద్యార్థులు కోరిన గుడ్డకుగాను కోరిన అంగడికి పర్మిట్ ఇవ్వాలి అని మెమొరాండంలో తెల్పారు.

వెళ్లిందంతా సావధానంగా విని విద్యార్థులకు ప్రతి ఒక్కరికీ 20 గ. గుడ్డ ఇప్పుడు సాధ్యంకాదు. కొద్దికాలంలోనే విద్యార్థులకు ఎక్కువగుడ్డ అందేట్టు ప్రయత్నిస్తాను. రేషనుకార్డు లేనివారందరికీ గుడ్డకు పర్మిట్ యిస్తాను. కోరిన, గుడ్డ కోరిన అంగడిలో పర్మిట్ ఇస్తాను. పై సౌకర్యాలన్నీ మ్యూనిసిపల్ ఆవరణలో ఉన్న కట్టాలు, సంధ్యాల హైస్కూళ్లకీ వర్తింపచేట్టు చేస్తామనీ, తిక్కిన చోట్ల విద్యార్థుల విషయము ఆయా ప్రాంతాల అధికారులకు సూచన లిస్తామనీ కలెక్టరుగారు అన్నారు.

ఏలూరు మునిసిపాలిటి పరిపాలన

ఏలూరు, అక్టోబరు 15: పురపాలక సంఘం 1944-45 పరిపాలనా నివేదికను విమర్శిస్తూ ప. గో. జిల్లా కలెక్టరు ఇలా తెలిపారు. మ్యూనిసిపాలిటీలోని ట్రంకు రోడ్డు పరిస్థితి బాగానేఉంది. డ్రెయినేజి పరిస్థితులు అధ్వాన్నంగా ఉంటున్నవి. చాలా చోట్ల మురుగుకాల్వలు దోమల కాణాలుగా ఉన్నవి.

వీటిని సరిచేయడం అవసరం. శిథిలగృహాలసంఖ్య హెచ్చుగాఉంది. ప్రసూతి, శిశుసంరక్షణల విషయంలో తగినంత శ్రద్ధ తీసుకోబడటంలేదు. రామచంద్రరావుపేట నరసింహంగారువీధుల్లో నీటివసతికి చాలా ఎక్కువగాఉంది. ఈ ప్రాంతాల్లో మరికొన్ని పంపులు ఏర్పాటుచేయడం అవసరం. పై అభిప్రాయాలపై సర్కారువారు కొన్నిసలు కేలా తెలియపరిచారు. పట్టణంలో మురుగుకాల్వలను పరిశుభ్రమైన స్థితిలో ఉంచాలి. పాకీవాళ్లులేని ఇళ్ల సంఖ్య తగ్గించాలి. ప్రసూతి, శిశుసంరక్షణ విషయంలో ఎక్కువశ్రద్ధ కనబరచాలి.

ALLADIN'S LAMP

We do not possess Alladin's Lamp. But if our past experience is any criterion, we can safely say that our transactions in Forward Markets of Bombay, based on scientific calculations, may bring forth better results in future. We have paid 60% and 45% dividend in April and August 1945.

Write for details :—

TRADERS INVESTMENT TRUST.

Managing Agents: Messrs. Sarupchand & Co., Ltd.,
Post Box No. 1255,
Fort, BOMBAY.

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజా స్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.

డి. ఎం. ఎం. స్పెషల్ జ్వాది వత్తులు

జ్వాదివత్తులలో శ్రేష్ఠమైనవి(రిజిస్టర్డు)

ఆహ్లాదకరమైనవి - మంచి పరిమళయుతమైనవి
అంటువ్యాధులను రానీయవు

D.M.M. M. MUDDANNA & SONS

ట్రేడ్ మార్కు.

దేవాలయములు, మసీదులు, చర్చీలలోని పూజలకు అవసరమైనవి. పడకగదులలోను, వింయిలలోను, చావిడిలోను భోగకరములైనవి. ఒకసారి వాడిన వీటి గుణము మీకే తెలియును. ఒక సేరు (24 తులా॥) రు. 12/- పోస్టేజి వేరు.

ఎం. ముద్దన్న అండ్ సన్సు,
పక్ ఫ్యూ మర్సు 158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

W. P. S. M. M. 1

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు వచ్చే సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమున కంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వచ్చే కాగ్గుమీద మీయొక్క అడ్రసు, ఎదోపక పువ్వుయొక్క పేరూ వ్రాసి సంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమువుండి? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లికెండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరికోసైనా క్రొత్త స్నేహము, లేక బాధము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవశంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వచ్చే సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాప్రమేయముగా వర్షఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షకువలనే తెలుస్తుంది మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ ఇది తప్పని ఋజువుచేస్తే ఇచ్చినదికన్నా డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullundar City.

మహామ్స్ పిల్సు

అనపైన దాంపత్యసౌఖ్యమునకు

హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలు కూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణ యౌవనమునకు పదిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్స్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామ్స్ వైట్ పిల్సు - ఈనాడే వీనికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యమును పెంచుకు గాంచుడు. వెల పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: ఆప్సా అండ్ కో., 286, నైనాబజారురోడ్డు, మద్రాసు

పొడుగుగా పెరుగుటకు

16 రోజులలో 1 మొదలు 4 అంగుళములవరకు పొడవు పెరగవచ్చును. గ్యారంటీ ఇవ్వబడును. మీరు బాధపడుతున్నారంటే, మీకోసంలో 200 పెద్దగ్రంథులు పనిచేయుచుండెడి తాల్పైన్. టాల్పైన్ శాస్త్రీయప్రక్రియ. ఈ గ్రంథులను క్రమపరిచి 16 రోజులలో మీ యెత్తును పొడిగించును

టాల్పైన్ బిళ్లలు ఇంగ్లండులో ఒక గొప్ప పెద్దలేబరీకి తయారుచేయబడినవి. ఆ విధానము వైద్యులందరు పెద్దకోవచ్చును రోజుకు 2 బిళ్లలు మరియు 16 రోజులు తినకొనుడు. అంగుళాలు అంగుళాలుగా మీయెత్తు పొడుగు అగుట గమనింపగలరు. అనేకమంది యీ గ్రంథుల ఆహారమువల్ల మేర్పడిన పలితము లను అనుభవిస్తారు.

టాల్పైన్ గ్రంథుల ఆహారపు ప్రతి వ్యాకెట్టుతో గ్యారంటీ పనుపబడును.

ఇతర అనుకరణాలు తీసికోవద్దు. టాల్పైన్ Talspine పేరు చూచి తీసికొనుడు. ఖరీదు ప్యాకెటు రు. 5-8 పోస్టేజి ప్యాకింగు రు. 1/- అదికము.

రోజు ఎక్కువ ఆర్డర్లతోపాటు అమోఘితమైన అనేక ప్రశంసాపత్రాలు వస్తున్నవి.

MADE IN ENGLAND
TALSPINE
GLAND FOOD TABLETS
NAL

డిస్ట్రిబ్యూటర్లు:
ది బ్రిటిష్ ట్రేడింగ్ కంపెనీ,
నవాబ్ బిల్డింగు, థామస్ కుక్ అండ్ సన్స్ లిమిటెడ్ యెదుట
Dept (A.M.) 327. హారన్‌బీరోడు. బొంబాయి

పక్షవాత మునకు అమోఘమైన
కేరబిల్ ఆయుర్వేదము
వాడి చూడుడు. తృప్తి పెందుడు
ఆయుర్వేదాచార్య ఎస్. మాధవమీనన్.
ఎ. ఎం. ఎ. సి. కళావర్లింగు పిజిషియన్.
మలబార్ ఆయుర్వేదిక్ వర్క్సు
101 బ్లాడీస్, మదరాసు

కుష్ఠు

బొల్లి, నెగ, సవాయి, మొదలైన సకల మేహములకు
గ్యారంటీ చికిత్స.
10 భాషలలో క్యాటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము
రెడ్డి అండ్ కో (రిజిష్టర్డు)
గోపాలపురము, తణుకు.

కడుపు నొప్పి భాధిస్తుందా?

మీరు లోగా వసరము లేదు!



Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7, Thamba Chetty Street, G. T. Madras.

పత్రికా రచయితలకు వేరే సంఘము కావాలి

గుంటూరు సభలో రమణరావుగారి సూచన

గుంటూరు, అక్టోబరు 15: పత్రికా రచన వృత్తిగా గలవారు తమ స్థితిగతులను బాగుపరచుకొని శ్రేయస్సుకోసమై పాటు బడవలసినదని ఇండియన్ జర్నలిస్టు ఎడిటర్ వి. రమణరావుగారు ఈ ప్రాంతపు గుంటూరు పత్రికారచయితల సంఘ సభలో ఉపన్యసిస్తూ సూచించారు. సంఘ ఉపాధ్యక్షులు వి. సోమయాజులుగారి అధ్యక్షతన స్థానిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆఫీసులో యీ సభ జరిగింది. అప్పటి యుద్ధకాలపు అదృష్టసమయం పోగొట్టుకోక పత్రికారచయితలు సంఘటన చేసికో వలసినదనుచూ రమణరావుగారు హెచ్చరించి కిలిం బు మాసపత్రికలో అలహాబాదులో సంపాదకుల మహాసభతోబాటు జరిగే పత్రికా రచయితల మహాసభను జయప్రదం చేయవలెనని కోరారు.

గోపరాజు బ్రహ్మానందంగారి మృతికి సానుభూతి తెలిపి సభవారు ఆంధ్ర రాష్ట్రీయ పత్రికా రచయితల సంఘం వారు స్మారకచిహ్నం ఏర్పాటు చేయాలని కోరారు. డా॥ పట్టాభిగారి స్టేట్సు పీపుల్ పత్రిక పునః ప్రచురణను సభ్యులు వారు నిరాకరించినందుకు గర్హించారు. న్యూస్ ప్రింటు కంట్రోల్ ఆర్డరు మరే మాత్రం అవసరం కావని సభవారు భావించారు. ఆంధ్రపత్రికా రచయితలలో ప్రముఖులైన న్యాయపతి నారాయణమూర్తిగారిని కేంద్రశాసనసభకు అభ్యర్థిగా పెట్టినందుకు సభవారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం వారిని అభినందించారు. సంఘకార్యదర్శి పరిగి పానుమంతరావుగారి వందనవాచకంతో సభ ముగిసినది.

కమ్యూటేషన్ పద్ధతిని మార్చగూడదు

తిరుపతి, అక్టోబరు 14: మద్రాసు నార్త్ గవర్నమెంటు ఉద్యోగుల 24 వ మహాసభ జ. కృష్ణమాచారిగారి అధ్యక్షతన ఇవాళ జరిగింది. దేవస్థానం కమీషనరు ఏ. జయరాంనాయుడుగారు సభను ప్రారంభిస్తూ ఇలా తెలిపారు: సర్కారు ఉద్యోగులకు ప్రస్తుతం ఇవ్వబడే పెన్షను అసంతృప్తి కరంగా ఉంది. ఆచారంలో ఉన్న కమ్యూటేషన్ పద్ధతిని కాంగ్రెస్ మంత్రివర్గంవారు మార్చి వేశారు. అన్యాయమైన ప్రభుత్వం దీన్ని రద్దుచేసింది. రేపు ఎన్నికలలో ఎవరు గెలుస్తారు, ఎవరు మంత్రిపదవులకువస్తారూ అన్నది సుమారుగా అందరికీ తెలిసేఉంది వారు ఎన్నికల సందర్భంలో ఓట్లకోసం సర్కారు ఉద్యోగుల దగ్గరకు వచ్చి నప్పుడు కమ్యూటేషన్ పద్ధతిని మార్చము అని వాగ్దానం తీసుకొని ఓట్లు యివ్వాలి. మైసూరు, తిరువనంతపురం మొదలయిన చోట్ల ప్రభుత్వోద్యోగులకు ఇవ్వబడే కంపాషనేట్ ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యుటీ సిస్టం మాదిరి మన ప్రభుత్వం కూడా ఏర్పాటు చేయాలని అందరూ ఆందోళన చేయాలి, అని చెప్పారు. జి. రామచంద్రయ్య శెట్టిగారు స్వాగతం చెప్పారు. అధ్యక్షులు ఈ సంఘానికి అగ్రమం 50 వేల మంది సభ్యులనైనా చేర్చి సంఘాన్ని బలపరచాలని చెప్పారు. కె. జగదీశన్‌గారి వందన వాచకంతో సభ ముగిసింది.

ప్రాథమిక పాఠశాలల సభ

బెజవాడ తాలూకాబోర్డు ప్రాథమిక పాఠశాలల యూనియన్ ఆరవ వార్షిక మహాసభ రాజా యార్లగడ్డ గురునాథ ప్రసాద్ బహద్దరు వారి అధ్యక్షతన బెజవాడ శ్రీ రామమోహన లైబ్రరీ హాలులో 12 వ తేదీ సాయంత్రం జరిగినది. యూనియన్ అధ్యక్షుని స్వాగతోపన్యాసానంతరము పుట్టపర్తి శ్రీనివాసాచారిగారు ప్రారంభోపన్యాసం చేశారు. ఆపైన చలసాని సత్యనారాయణ, మాచిరాజు నరసింహారావు గారలు యూనియన్ విధి కృత్యాలను గురించి ఉపన్యసించారు. సభవారి తీర్మానాలు చేశారు.

జిల్లాబోర్డులోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు కరవుభత్యాలు పెంచాలి, ఉపాధ్యాయుల పిల్లలకు ఉచితముగా ఉన్నత విద్యాభ్యాసం పొందుట కలిగించాలి అని మరికొన్ని తీర్మానాలుచేశారు.

గురుపూజ

పిఠాపురి సంస్కృతాంధ్ర శాస్త్రిగారు ఇలా తెలుపుచున్నారు: ఆంధ్రదేశంలో పూజనీయ వ్యాకరణ విద్యావంశానికి మూల పురుషులయిన బ్రహ్మశ్రీ జయంతి భగీరథ శాస్త్రిగారికి అమలాపురం తాలూకా పిల్లలో ఈ 20, 21 లలో గురుపూజా మహోత్సవం జరుగ నిశ్చయింపబడినది. విద్యాభిమానులూ, శాస్త్రులవారి శిష్యప్రశిష్యులూ రాగోరిక.

చేనేత పారిశ్రామికులు

నూలుకోటా తగ్గింపుకు అసమ్మతి

ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రకాశ కోటయ్య సంయుక్తకార్యదర్శులు శ్రీయుతులు యిరుమర్తి వీరభద్రరావు కాశిన బసవరాజు నెల్లూరు జిల్లా చేనేత పారిశ్రామికసంఘ కార్యదర్శి శ్రీ టి. రామకృష్ణగార్లు యిలా సంయుక్తప్రకటన చేయుచున్నారు.

1944 లో నూలుపంపక ప్రణాళిక ప్రవేశపెట్టబడినప్పుడు నెలకు మగ్గానికి

నం.	20 రు	50 పౌండులు	
నం.	40 రు	30	,,
నం.	60 రు	25	,,
నం.	80 రు	15	,,
నం.	100 రు	10	,,

కోటా నిర్ణయింపబడినది. నూలుకొరత కారణముగా యింతవరకు యే నెలలోను పూర్తికోటా పారిశ్రామికులకు అందియుండలేదు.

1945 యేప్రిలు నెలలో ప్రవేశపెట్టబడిన అఖిలభారత నూలుపంపక ప్రణాళిక నవసరించి యీ రాష్ట్రములో నెలకు సుమారు పుష్కలమగుచున్న 50000 పేళ్లలోను 15000 పేళ్లు యితర రాష్ట్రములకు యెగుమతి యగుచున్నవి. 10000 పేళ్లు యుద్ధావసరములకు వినియోగింపబడుచున్నవి. రాష్ట్రములో పనిచేయుచున్న షుమారు 5 లక్షల మగ్గాలకు నెలకు 50 వేల పేళ్లు కావలసియుండగా 25 వేల పేళ్లు మాత్రమే ప్రత్యేకింపబడెను. ఇలా ప్రత్యేకింపబడిన నూలుమగ్గాల పూర్తి పనికి చాలకున్నందున మగ్గం కోటాను ప్రతి నెలరులోను సగానికి సగం తగ్గించుచూ వెక్స్టయిలు కమిషనరుగారు నిర్ణయించినట్లు తెలియుచున్నది.

అఖిలభారత నూలు పంపక ప్రణాళికనుసరించి తప్ప అందనాల ఆధారంగా హెచ్చు నూలు యితర రాష్ట్రాలకు యెగుమతి కొబడుచున్నట్లు అభిప్రాయపడుచున్నాము. అలా యెగుమతి కాబడు నూలు క్రమముగా పంపకం జరగడంలేదు. ఇతర రాష్ట్రాలలో చాలా హెచ్చు మగ్గాలు సాలు పొడుగునా పనిచేయవు. అంతేగాక అచ్చట మగ్గాలలో విశేష భాగం "త్రోషటిల్" మగ్గములు. మన "షైటిల్" మగ్గములు కంటే "త్రోషటిల్" మగ్గములు తక్కువ నూలును వాడకం చేయును. ఈ విషయములను పరిశీలించి నప్పుడు మన రాష్ట్రము నుండి యింత హెచ్చుగా నూలును యెగుమతి చేయనవసరం వుండదు.

మగ్గం కోటాను సగానికి సగం తగ్గించుట వల్ల ప్రభుత్వంవారికి కలుగబోయే ప్రయోజనం లేకపోగా పారిశ్రామికులకు 15 రోజులు పనికి సరిపడు నూలు మాత్రం కోటాగా నిర్ణయింపబడుతుంది. ఇటీవల మా సంఘ తరపున కమిషనరుగారి వద్దకు రాయబారం వెళ్లగా పారిశ్రామికులకు ముందు నూలు హెచ్చుగా సరఫరా అయ్యే అవకాశాలు విరివిగా నున్నాయని, యుద్ధావసరాలకు యిప్పుడు ప్రభుత్వంవారు తీసుకొంటుండే 10 వేల పేళ్లు క్రమక్రమంగా చేనేత పరిశ్రమకు ప్రత్యేకింపబడునని చెప్పినారు. దీని ననుసరించి. యింతకు ముందు నిర్ణయింపబడిన కోటాలను హెచ్చు చేయుటకు బదులు సగానికి సగం తగ్గించుట చాలా అసందర్భము. నూలు సరఫరా అయ్యే సందర్భములో మాకు అవసరమైన నూలును పొందే అర్హత పారిశ్రామికులకు లేకుండ పోగుంది. కాబట్టి కోటాలను మామూలుగనే యుంచి వాటిని పారిశ్రామికులకు సకాలములో సక్రమముగా సప్లయి చేయవలసినదిగా శ్రీ రాష్ట్రీయ వెక్స్టయిలు కమిషనరుగారికి విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీరామభక్త మహాసభ

ఆంధ్రరాష్ట్ర శ్రీరామభక్త మహాసభ ద్వితీయ వార్షికోత్సవములు 12 వ తేదీన జరిగినవి. నందిగామ వీరభద్రయ్యశర్మపాక యాజిగారు అధ్యక్షతవహించారు. ఊరేగింపు అనంతరం రామసుందరమను ప్రవేశపెట్టిన తర్వాత హరిరాధాకృష్ణయాత్రిగారు స్వాగతపద్యాలు చదివారు. వి. రాజనాథాచార్యులుగారు ప్రారంభోపన్యాసం చేశారు. నుమ్మకూరు పుల్లారావుగారు పారమార్థికోపన్యాసము చేశారు. సభాధ్యక్షుని ఉపన్యాసానంతరము మారిశెట్టి కృష్ణమూర్తిగారు నిషేధ తీర్మానము చదివారు. రాత్రి భజనలు, మరుసటి దినము వ్యాఖ్యానాది ప్రదర్శనములు హరికథలు జరిగినవి. 15 వ తేదీ రాత్రి అయ్యలేవర కాశీశ్వరరావుగారి అధ్యక్షతన సభ జరిగినది. సభవారు కాశీశ్వరరావుగారికి జేజే భక్తాగ్రణ్యా అను బిరుదమిచ్చారు. రాత్రి నింతామణి నాటక ప్రదర్శనం జరిగింది. సూ. కృష్ణమూర్తిగారి వందనవాచకంతో సభ ముగిసినది.

గుంటూరులో మెడికల్ కాలేజుండాలి

ఆంధ్రరాష్ట్ర మెడికల్ కాన్ఫరెన్సు వారు యీ నెల 14 వ విశాఖపట్నములో జే వ తీర్మానము (20 వ తేదీ ఆంధ్రపత్రిక) 9 వ తీర్మానము ప్రకారము ఆంధ్రజిల్లాలలో రెండు మెడికల్ కాలేజీలుండవలెనని తీర్మానించియున్నారు.

15-10-45 తేదీ గల ఆంధ్రపత్రికలో ఇండియా గవర్నమెంటు ద్రవ్యసహాయముతో బయటరాష్ట్రాల మెడికల్ విద్యార్థులకొరకు యొక్క మెడికల్ కాలేజిని మద్రాసురాజధానిలో పెట్టవలెనని ప్రకటింపబడి యున్నది.

మద్రాసు ప్రభుత్వమువారు నిర్ణయించిన యిద్దాంతంలు ఘనక్షిణ్యాలలో స్కీం నెంబరు 38 ప్రకారము కోయంబుత్తూరులో నొక మెడికల్ కాలేజిని యేర్పాటు చేయవలెనని చెప్పియున్నారు ఇందులకువలయు ధనము మద్రాసు గవర్నమెంటువారు యివ్వదలచుకొన్నారు.

లోగడ గుంటూరులో మెడికల్ కాలేజి పెట్టవలెనని అందులకు వీలగు యేర్పాట్లతో లక్షరూపాయలకు పైగా బర్చుపరచి మెడికల్ కాలేజికి భవనమును కట్టియున్నారు. ఆ భవనమిప్పటికిని కాళీగానే యున్నది. ప్రస్తుతము ఆ భవనము మరియొకవిధముగ వినియోగింపబడుచున్నట్లు తెలియుచున్నది. గుంటూరులో కేంద్ర ప్రభుత్వపు ఖర్చులతో మెడికల్ కాలేజిపెట్టినయెడల రాష్ట్రేతర మెడికల్ విద్యార్థులకు గుంటూరు సమీపముగ యుండును. గుంటూరులో కుర్రలు అప్పటికలదు. మద్రాసు ప్రభుత్వము ఖర్చుతో యుద్ధానంతరము కోయంబుత్తూరులో యొక మెడికల్ కాలేజిని యేర్పాటు చేయవచ్చును.

మద్రాసునగరములో యిప్పటికి రెండు మెడికల్ కాలేజీలున్నవి. ఆ రెండింటిలోను ఆంధ్రేతర విద్యార్థుల సంఖ్యయే చాల హెచ్చుగ యున్నది. కోయంబుత్తూరులో నిర్మింపబోవు మెడికల్ కాలేజితో మొత్తము మూడు మెడికల్ కాలేజీలు ఆంధ్రేతరులకు సంబంధించినవగును. కావున కేంద్ర ప్రభుత్వపు ఖర్చుతో గుంటూరులో ఒక మెడికల్ కాలేజీయును, రాష్ట్ర ప్రభుత్వపు ఖర్చుతో అనంతపురములో మరియొక మెడికల్ కాలేజీయును పెట్టినయెడల ఆంధ్రులకు న్యాయ్యము కలుగజేసినట్లగును. మద్రాసు రాష్ట్రములోని మెడికల్ కాలేజీలలో ప్రతి సంవత్సరము సుమారు 250 మంది విద్యార్థులను చేర్చుకొనుచున్నారు. కాని అందులకు దాదాపు 3000 దరఖాస్తులు యీ సంవత్సరము వచ్చినట్లు తెలియుచున్నది. ఏవిధముగ చూచినను దేశములో దరిద్రము వృద్ధియైన కొద్ది వ్యాధులు విపరీతమగుచున్నవి. వేలకొలది వైద్యులు కావలసియున్నారు. ఈ పైవిషయములను ఆంధ్ర సోదరులెల్లరు గమనించి రాష్ట్ర మంతట సభలు జరిపి తీర్మానించవలయును. నవంబరులో గుంటూరులో జరుగబోవు ఆంధ్ర మహాసభలో ముఖ్యముగ యీ తీర్మానమును చేయించవలయును. ఈ విషయమును యెన్నికల ప్రణాళికలో చేర్పించవలెనని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిని కోరవలెను. మద్రాసు రాజధానికి డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు ప్రధానియైన యెడల యీ విషయము తప్పక నెరవేరగలదని ఆశించుచున్నాను. ఆంధ్ర సోదరులందరు యీ విషయమై తన శ్రద్ధవహించెదరని కోరుచున్నాను.

తట్టా వేంకటరామవాచార్యులు.

కార్మికుల ఓటు హక్కు

తూర్పుగోదావరిజిల్లా ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆర్గనైజర్ జి. యస్. బొలాజీదాసుగారు ఇలా తెలుపుచున్నారు

ఫాక్టరీ ఇన్‌స్పెక్టరు శ్రద్ధచేయవలసిన విశాఖ తూర్పుగోదావరిజిల్లా నాన్ యూనియన్ లేబరు వారిచేత ఓటుహక్కు కోల్పోవలసి వస్తున్నది. లిస్టులు ఫారాలు ఇన్‌స్పెక్టరుకు ఆక్టోబరు 9 వ తేదీ గడువు తేదీ 15 అయినప్పటికీ ఫాక్టరీ మేనేజర్లు ఇన్‌స్పెక్టరుకంటె తాళీదుగా లేవని కార్మికులను నమోదుచేయ నిరాకరించారు. ఇన్‌స్పెక్టరు మేనేజర్లకు తెలియబరచలేదు. కనుక ప్రభుత్వంవారు కార్మికులు స్వతంత్రంగా దరఖాస్తు పెట్టకునేందుకు నెలాఖరువరకు గడువిచ్చి మేనేజర్లద్వారా ఫాక్టరీ ఇన్‌స్పెక్టరు లిస్టులుపొందే గడువు నవంబరు 10 కి మార్చాలని కోరుచున్నాను.

సభలు

గన్నవరం తాలూకా కాంగ్రెసు వర్కర్లు సమావేశము 24 తేదీ పగలు 2 గంటలకు గన్నవరం క్లబ్బులో జరుగునని మూలపాటి రామస్వామిగారు తెలుపుచూ తాలూకా కాంగ్రెసు వర్కర్లు అందరూ సభకు రావాలని కోరుచున్నారు.

మదరాసు రేడియో

అక్టోబరు 23 మంగళవారం

(వి. యు యం. 211 మీ.) ఉ॥ 8-30 సా॥ 6 0 టి. ఆర్. రత్నవేలు మొదల్యారు (వీణలు) మ॥ 2-10 ఆర్. సరస్వతి. మ॥ 2-90 సా॥ 5-30 కే. యం గోవిందరాజపిళ్లై. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 7-0 రసతరంగిని. రా॥ 8.0 యం. టి. పార్థసారథి. రా॥ 9-55 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు. సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5 0; 6-45 కే. కల్పనం. సా॥ 6-0 టి. యస్. శ్రీనివాసపిళ్లై (మురళి) రా॥ 8-0 మదరాసులో వలె. రా॥ 9-45 యస్. కే. నారాయణస్వామినిళ్లై. రా॥ 10-0 రికార్డులు.

డా॥ సర్వోత్తమ విద్యాశాఖా డైరక్టరు

రెన్నపురి అక్టోబరు 20: డా॥ బి. బి. జేగారు 4 నెలల 19 రోజులు సెలవుపై వెళ్లుచున్నందున డా॥ ఎస్. ఆర్. యం. పుల్లారిగారు విద్యాశాఖా డైరక్టరుగా పనిచేయుటకు నియమింపబడిరి.

ఎన్నికలు

మదరాసు కౌన్సిలునకు 18 నియోజకవర్గములలో యిప్పుడు ఎన్నికలు జరుగును. అందు 11 ని. వర్గాల ఓటరుల జాబితాలు సవరించుటకు యింతవరకు ఉత్తరువు చేయబడినది. ఇందు చిత్తూరు, చేరి యున్నది. మిగిలినవాటినుండి దరఖాస్తులు వచ్చుటకు యింకా వ్యవధిగలదు.

రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాలలో 3 తప్పతిక్కినవన్ని సవరించబడును. జిల్లాలలో ఉద్యోగులు పోలింగు సెంటరులకు తరిగికై మారుచుండుటకై రెండు మూడు దినముల వ్యవధితో ఎన్నికల పోలింగు తేదీలు, వేరువేరుగ నిర్ణయింపబడును. కాని, ఓట్లు లెక్కించుట మాత్రం ఒకేరోజున జరుగును.

కవి సన్మానం

అనుబాపురంలో ఈ 16 వ తేదీన సత్యనారాయణశాస్త్రిగారి సన్మానం సబ్‌జడ్జీగారి అధిపత్యాన జరిగింది. కందుకూరు రామభద్రరావుగారు కవిగారిని పరిచయం చేశారు. కవి చేత కావ్యాలను చదివారు. రు 250 లు ఇవ్వబడినవి.

నెల్లూరు హిందు మహాసభవారు దసరా మహోత్సవాలలో సాహిత్యగోష్ఠి జరిపారు. శ్రీ దుర్భా రామమూర్తిగారిని సన్మానించారు. కవిగారు తమ "సిద్ధార్థుని త్యాగము"అనే కావ్యాన్ని గానంచేశారు. కవిగారికి నూటపదార్లు బహూకరింపబడినవి.

శ్రీమతి కాశీభట్ల కామేశ్వరమ్మగారు

సుని, 16-10-45:

శ్రీ తుని రాజా బహద్దరు వారి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా రిటైరయిన శ్రీ కాశీభట్ల ఉమామహేశ్వరరావు, బి. ఏ. ఎల్. టి., గారి సతీమణి శ్రీమతి కామేశ్వరమ్మగారు 16-9-1945 తేది సాంత్రము 5½ గంటలకు సకల బంధుమిత్ర సమక్షమున, గీతాపఠనము సన్నిధిని జరుగుచుండగా వింటూ, శ్రీ హరినామోచ్చారణ జేయుచు, భక్తిపూర్వకముగా జీర్ణదేహమును విడిచి స్వర్గము నలంకరించిరి. ఈ తత్తరక్రియలు యథాశాస్త్రీయముగ శ్రీ రాజా బహద్దర్ వారి సహాయమున సమారునిచే నిర్వహింపబడినవి. ఈ సాధ్వీమణి అనేక దానధర్మములు గావించి, పరోపకారపరాయణయై జీవనముచేసి ధన్యత కొందినది. భర్త సోదరపుత్రుడు వెంకటరావు అనే పిల్లవానిని దత్తత చేసుకొనిరి. ఈమె కాశీ, గయ, ప్రయాగాది పుణ్యక్షేత్రములు సేవించి స్వదా శివకేశవ భక్తితత్పరురాలై యుండెడిది. వీరి ఆత్మ పునరావృత్తిరహితి శాంతిని పొందును గాక.

కొదుకుల వేంకయ్యశాస్త్రి.

ఒక అద్భుత సృష్టి

మ్యాజిక్ ఉంగరం

ఇది యింద్రజాల మహిమతో తయారు చేయబడినది. ఈ ఉంగరం ధరిస్తే అన్ని విషయాలలో జయం పొందుతారు. దుష్ట గ్రహముల బాధవుండదు. దీనికల్ల యితరులు వశ్యులగుదురు. ప్రేమ, వ్యాజ్యము, వుద్యోగములలో జయము కలుగును. వాంఛితము సంపాదించగలరు. ఇది అంగరక్షగా పని చేయును. ఒకసారి వాడిచూచి దీని అద్భుత ఫలితములను మెచ్చక తప్పదు.

ధర రు. 2-4-0, పోస్టేజి అ. 12 లు.

7 (2-102)

Prof. J. P. GUPTA,
Beet No. 39, LAHORE.

ఒక సూక్ష్మ రహస్యము

టూత్‌పేస్టో కోరోనేట్ హెయిర్ ఆయిల్‌తో ఒకసారి మర్దనా చేస్తే, కిరోజులు వేళ్లద్వార బలపడుతాయి. టూత్‌పేస్టో కోరోనేట్ ఆయిల్ షాంపూతో వారానికి ఒకపర్యాయం రుద్ది, కడిగితే అవి పరిశుభ్రంగావుండి, సహజమైన కాంతితో మెరుస్తాయి. ఈ రోజులలో రాకపోకలకు ఇబ్బందికనుక సరఫరాలు అప్పుడప్పుడు లేకపోవచ్చును.

నీకు కావలసినంతమాత్రమే కొని, నీవు కొన్నవాటిని జాగ్రత్తగా వాడుకొనడంవల్ల నీవు సహాయముచేయగలవు.

తా॥ లా ఆయిల్ మిల్సు కంపెనీ, లిమిటెడ్.

క్రీయొమాల్

మొండిదగ్గులను కుదుర్చును

సామాన్య శైత్యములకు, ద్రాంతైటీసునకు, దిబ్బసమునకు, కోరింతదగ్గునకు, మరి యితర దగ్గులకు ఈ మందు అమోఘంగా పనిచేయును. ఇది ఇంగ్లీషు ఆయుర్వేద ఓషధులచే తయారుచేయబడి వెంటనే గుణమిచ్చును. మందుదుచిగలదగుటచే చిన్న పిల్లలు ఎగబడితాగెదరు. పైగా ఏమాత్రం అజీర్ణముచెయ్యదు. వెంటనే మీరెమిస్టుదగ్గరనుండి ఒకసీసా కొనండి.

ది రతనమాల్ కెమికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బొంబాయి 14.
ఫోను: 61413. టెలిగ్రాములు: కటాలైన్.
బ్రాంచీలు: కలకత్తా, మద్రాసు, కరాచి, ఢిల్లీ. అహమదాబాదు.

CREOMOL
FOR COUGHS & COLDS



కాలేయం సరిగా పనిచేస్తున్నవారివద్దనే ఆనందమనో స్నేహమైన ముఖవికాసము గోచరించును. కాలేయము సక్రమముగా పనిచేయని తత్వముగలవారికి ఆపద్బంధువు లివర్జెన్.

దాన్ని గురించి మీ డాక్టరును అడగండి.

LIVERGEN
SPW
STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA.
ST-3

మద్రాసు ప్రొవిన్సికి ఏజెంటు:
114, వైనియప్పనాయకన్ వీధి, పి. టి. మద్రాసు.

సురభిమల్ వజ్రములు

313, విన్నవన్ వీధి, మదరాసు.